


www.aksharamtelugudaily.com

# సుప్రభాత అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 26 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 93 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి

## కొత్త విషయాలు



## తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

-అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి

-కొత్తగా చేరుతున్న పిల్లలకు అనుగుణంగా సౌకర్యాల కల్పన

-అధికారులకు సూచించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్25:**

తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాల్యంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు.పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



తెలంగాణ రైజింగ్-2047కు

## ప్రశంసలు

నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి

సిఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ



**హైదరాబాద్,జూన్25:**

తెలంగాణ రైజింగ్-2047ను ప్రశంసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. .ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రైజింగ్ 2047 తనను ఆకట్టుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టోనీ ఈ విజన్‌కు సహకరిస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047పై సీఎం రేవంత్ రెడ్డిని టోనీ ప్రశంసించారు.



స్థానిక సంస్థల ఎన్నికలపై

## తొలగిన అనిశ్చితి

మూడు నెలల్లో ఎన్నికల నిర్వహణ పూర్తి చేయండి

రాష్ట్ర ఎన్నికలసంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,జూన్25

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అనిశ్చితి తొలగింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. గత కొంత కాలంగా గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు జరగకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు. ఈ అంశంపై ఆరుగురు మాజీ సర్పంచులు



సమాజం నుంచి డ్రగ్స్‌ను

## దూరం చేయాలి

తెలంగాణ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది

పోలీసులు మరింత కఠినంగా వీటిని అణచివేయాలి

యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,జూన్25:**

డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాబ్స్‌తో బిజీగా ఉంటున్నారని.. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలు అవుతున్నారన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్



## బనకచర్లను చట్టపరంగా అడ్డుకుంటాం

అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్



## అంతరిక్షంలోకి అడుగుపెట్టిన శుభాంశు శుక్లా

కెనడీ స్పేస్ సెంటర్ నుంచి అంతరిక్ష ప్రయోగం సక్సెస్

స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా మరో ముగ్గురితో కలసి ప్రయాణం

న్యూఢిల్లీ,జూన్25: భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి విజయవంతంగా దూసుకెళ్లారు. దీంతో అతను మరో చరిత్ర సృష్టించారు. శుభాన్షు కక్ష్యకు చేరుకున్న రెండవ భారతీయుడు , అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి ప్రయాణించిన మొదటి భారతీయుడు అయ్యారు. ఈ ప్రయోగం బుధవారం ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా జరిగింది. ఆక్సియం-4 మిషన్ ఒక ప్రైవేట్ అంతరిక్ష విమాన వెంచర్. శుక్లాతో పాటు మరో ముగ్గురు అంతర్జాతీయ వ్యోమగాములు అంతరిక్షంలో చేరారు.



## స్థానిక సంస్థల ఎన్నికలపై

# తొలగిన అనిశ్చితి

హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం హైకోర్టు ఈ తీర్పును వెల్లడించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ తరఫున న్యాయవాదులు రిజర్వేషన్ల పక్రియ పూర్తి చేయడానికి కనీసం మరో 30 రోజుల గడువు అవసరం అని తెలపడంతో హైకోర్టు ఆ అభ్యర్థనని పరిగణనలోకి తీసుకుంది. దీనితో రిజర్వేషన్ల పక్రియ పూర్తయిన తర్వాత, ఎన్నికల నిర్వహణకు మరో 60 రోజులు కావాలన్న రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థనకు కూడా కోర్టు అంగీకారం తెలిపింది. దీనివల్ల కలిపి గరిష్ఠంగా 90 రోజుల లోపుల ఎన్నికల పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనితో, 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై పడనుంది. స్థానిక పాలన లోపిస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రజాప్రతినిధులు లేని పాలన వల్ల గ్రామీణాభివృద్ధి ఇబ్బందిగా మారుతుందని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలలో నూతన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, పథకాల అమలు జాప్యం కావడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారు కోర్టుకు విన్నపించుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన పక్రియ పూర్తి చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడాన్ని సవాలు చేస్తూ పలువురు మాజీ సర్పంచులు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు ఇచ్చారు. తొలుత పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం. ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరు స్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులుపడుతున్నారు. వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు. వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి' అని కోరారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్

ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల పక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల పక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక.. పక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున... ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ.. రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు.

## తెలంగాణ రైజింగ్-2047కు

# ప్రశంసలు

రే తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశిరచుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమి, పెట్టుబడుల సాధన, రైతులు, మహిళా, యువ సాధికారిత, మౌలిక వసతుల కల్పన, ఐటీ, ఇతర రంగాల అభివృద్ధి లక్ష్యాలను, చేరుకునే మార్గాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన అమలుకు సంబంధించి లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నారు టోనీ బ్లెయిర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ , తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లోని స్పష్టత నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయంటూ టోనీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ఇండియాలోని ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తారని టోనీ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎంవోకు ఏవైనా సందేహాలు ఉంటే ఎటువంటి సంకోచాలు లేకుండా తమ ÷ఃఎఉఅ భారత ప్రతినిధిని సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డికి టోనీ÷-లబెయిర్ సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు టోనీ÷-లబెయిర్ తెలిపారు.

## బనకచర్లను చట్టపరంగా అడ్డుకుంటాం

హైదరాబాద్,జూన్ 25:

చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ నెల 30వ తేదీన ప్రజాభవన్‌లో బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు ఎన్డీఎస్ఏ కన్‌స్టలెంట్‌గా వ్యహరిస్తోందని చెప్పారు. సత్వరమే నాగార్జునసాగర్‌లో పూడిక తీతకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బనకచర్లతో సహా పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పనులను పునరుద్ధరిస్తామని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులని కేటాయించామని తెలిపారు. టన్నెల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి నియామకానికి కసరత్తు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన టన్నెల్ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మెహారా జులైలో చేరారని తెలిపారు. నీటిపారుదల శాఖ సలహా దారుడిగా జనరల్ హార్పల్ సింగ్‌కు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా జనరల్ హార్పల్ సింగ్ పనిచేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# అంతరిక్షంలోకి అడుగుపెట్టిన శుభాంశు శుక్లా

శుభాన్షు అంతరిక్షయాత్ర భారతదేశ అంతరిక్ష కార్యక్రమంలో ఓ ముఖ్యమైన ఘట్టం. 41 సంవత్సరాల తర్వాత ఒ భారతీయుడు అంతరిక్షంలోకి ప్రయాణించడం ఇదే మొదటిసారి. 1984లో భారత వైమానిక దళ అధికారి, స్వాడ్రాన్ లీడర్ రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి దూసుకెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. కజకిస్తాన్ నుంచి సోవియెట్ అంతరిక్ష నౌకలో సోయెజ్ -టి-11 అంతరిక్ష నౌకద్వారా అంతరిక్షంలోకి దూసుకెళ్లిన భారతీయుడు అయ్యాడు. నాలుగు దశాబ్దాల తర్వాత మరో అద్భుతం ఇది.శుభాన్షు శుక్లా కక్ష్యలోకి దూసుకెళ్లడం ద్వారా భారత అంతరిక్షచరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాడు. అలాగే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం( ఐఎస్ ఎస్ ) ప్రయోగాలు చేస్తున్న మొదటి భారతీయపౌరుడిగా రికార్డులకు ఎక్కాడు, రాకేశ్ శర్మ చారిత్రాత్మక అంతరిక్షయాత్ర జరిగిన తర్వాత ఒక సంవత్సరానికి 1985లో జన్మించిన శుక్లా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కెప్టెన్, ప్రస్తుతం వ్యోమగామి. ఆక్సియమ్ స్పేస్ యాక్స్ -4 మిషన్లో భాగంగా ఎ÷-లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి స్పేస్ ఎక్స్ డ్రాగన్ అంతరిక్షనౌకను ప్రయోగించారు. బుధవారం ఫాల్కన్ -9 లోని మెర్లిన్ ఇంజన్లు నిప్పులు చిమ్ముకుంటూ స్పేస్ ఎక్స్డ్రాగ్రాన్ ను ఎర్త్ ఆర్బిట్ లోకి తీసుకెళ్లింది. నిర్దేశిరచిన ఖచ్చితత్వంతో ఫాల్కన్-9 డ్రాగన్ ను కక్ష్యలో ప్రవేశపెట్టింది. రెండోదశలో డ్రాగన్ మరింత ముందుకు దూసుకెళ్లి అంతరిక్ష ప్రయోగశాల వైపు సాగింది. ప్రయోగం ప్రారంభం కావడానికి ఓ గంటముందు శుక్లా, ఇతర వ్యోమగాములు తమతమ కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలికారు. శుక్లా భార్య,పిల్లలు కూడా శుభాకాంక్షలు చెప్పారు. విఘ్నాలతో ఆలస్యమైన అంతరిక్ష ప్రయాణం కొన్ని విఘ్నాల కారణంగా మే 28నే జరగాల్సిన ఈ ప్రయోగం ఆలస్యం అయింది. సాంకేతిక లోపాలు,ఫాల్కన్ -9, డ్రాగన్ అంతరిక్ష నౌక, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వాతావరణ పరిస్థితులు, ఇలా ఎన్నో కారణాల వల్ల జాప్యం జరిగింది. నలుగురు వ్యోమగాములు దాదాపు నెల్లాళ్లపాటు నిర్బంధంలో ఉండాల్సివచ్చింది. స్పేస్ ఎక్స్, ఆక్సియమ్, నాసా, ఇస్రో నిపుణులు లోపలన్నింటినీ విజయవంతంగా చక్కదిద్దారు. ఎట్టకేలకు బుధవారంనాడు విజయవంతంగా ప్రయోగం జరిగింది. అంతరిక్ష ప్రయాణంలో విఘ్నాలు ఓ భాగం, మిషన్ ఆలస్యం అయినా యాక్స్-4 సిబ్బంది ఉత్సాహంగా అంతరిక్ష కేంద్రానికి సురక్షితమైన,విజయవంతమైన ప్రయాణంకోసం ఎదురు చూశారని మిషన్ కమాండర్ పెగ్గి విట్సన్ తెలిపారు.ఎఎక్స్ ? సిబ్బందితో డ్రాగన్ అంతరిక్ష నౌక ప్రస్తుతం భూమి నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని కలిసేందుకు నిర్దేశిరచిన భూ కక్ష్యలో తిరుగుతోంది.మిశన్ పైలట్ అయిన శుక్లా అంతరిక్ష కేంద్రానికి సాగుతున్న ప్రయాణాన్ని పరిశీలిస్తారు. గతంలో మిగ్ -21, మిగ్ -29, డోర్నియర్, ఎఎన్-32, సుఖోయ్ -30వంటి పలు విమానాల టెస్ట్ పైలెట్ అయిన శుక్లా డ్రాగాన్ అంతరిక్ష నౌక పైలట్ గా కీలకపాత్ర వహిస్తున్నారు. భారతీయ వ్యోమగామి శుభాన్షు శుక్లాను ఆయన అంతరిక్ష సహచరులు షుక్స్ అని వ్యవహరిస్తారు.శుక్లాతో పాటు ఎఎక్స్- 4 మిషన్ కు నాయకత్వం వహిస్తున్న అమెరికన్ వ్యోమగామి డాక్టర్ పెగ్గీ విట్సన్.అంతరిక్షంలో 675 రోజులు గడిపిన అనుభవజ్ఞుడు ఉన్నారు. మిగతా ఇద్దరు మిశన్ నిపుణులు పోలెండ్ కు చెందిన సవోస్జ్ ఉజ్నాన్స్కి, హంగేరికి చెందిన డిబోర్ కాపు. డ్రాగన్ మిషన్లు 1,000 కంటే ఎక్కువ సైన్స్, పరిశోధన ప్రాజెక్టులను ప్రారంభించాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాన్షు శుక్లా భారతీయ శాస్త్రవేత్తలు రూపొందించిన ఏడు అత్యాధునిక ప్రయోగాలను నిర్వహిస్తారు. సుక్ష్మ గురుత్వాకర్షణ( మైక్రో గ్రావిటీలో) జీవశాస్త్రం, ఆహారం, వైద్యం, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన ప్రయోగాలు నిర్వహిస్తారు.

## సమాజం నుంచి డ్రగ్స్‌ను

# దూరం చేయాలి

జలవిహార్ వద్ద యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సినీ హీరో నిఖిల్ హాజరయ్యారు. డ్రగ్స్ వాడకంపై వ్యతిరేకంగా మంత్రులు, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మంత్రులు విడుదల చేశారు. ఈ సంద్భంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కోవిడ్ తర్వాత , కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఎఫెక్ట్‌తో యువత నిర్బంధానికి గురి అయ్యారని.. ఆ సమయంలో ఫ్రెండ్స్ గ్రూప్స్‌గా ఏర్పడి డ్రగ్స్‌కు అలవాటు పడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నివారణపై చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నివారణపై ప్రతీసారి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అమ్మేవారిని, రవాణా చేసేవారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు బానిస అయిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. 7, 8 తరగతి స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేస్తున్న లిస్ట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని సీపీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే జీవితం సంతోషంగా ఉంటుందని సినీ హీరో నిఖిల్ అన్నారు. చిన్నపుడు నుంచి సిగరెట్, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వల్లే తన జీవితం సంతోషంగా ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జీవితంలో హీరో, డాక్టర్, యాక్టర్, సైంటిస్ట్ అవ్వాలి అంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని హీరో నిఖిల్ పేర్కొన్నారు. కాగా.. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు వివిధ కళాశాల విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త విషయాలు

హైదరాబాద్, జూన్25 : ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా 2023 నవంబర్ 15 నుంచి నవంబర్ 30 వరకు భారీగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఏకంగా 4013 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసినట్లుగా ప్రణీత్ రావు అండ్ టీమ్ అంగీకరించారు. అందులో 618 మంది పొలిటికల్ లీడర్ల ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలుస్తోంది. 618 మందిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ , పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్టులు ఉన్నారు. రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, బండి సంజయ్ ఆయన కుటుంబ సభ్యులు, ఈటెల రాజేందర్ ఆయన కుటుంబ సభ్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. త్వరలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం , మర్రి శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి , మర్రి జనార్ధన్ రెడ్డి, తాటి కొండ రాజయ్యలకు సిట్ నోటీసు ఇవ్వనుంది. ఐఏఎస్‌లు రోనాల్డ్ రాస్, గౌతంల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి. మొత్తం 618 మంది స్టేట్‌మెంట్లను కూడా పోలీసులు రికార్డ్ చేయనున్నారు. ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్ రికార్డింగ్‌లు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు కేవలం 2023 నవంబర్ నెలకు సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ డాటా మాత్రమే విచారణ అధికారుల వద్ద ఉంది. మిగిలిన డాటా మొత్తం కూడా ధ్వంసం అయిన విషయం తెలిసిందే. 618 మంది ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి ఆధారాలను బట్టి ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్లను రికార్డు చేయగా.. మరికొంత మంది స్టేట్‌మెంట్లను కూడా రికార్డు చేయనుంది సిట్. ఇంతటి సంచలనమైన కేసును సీబీఐకు అప్పగించాలని, సీబీఐ విచారణలోనే అసలు వాస్తవాలు బయటకు వస్తాయని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ కేసులో ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టేది లేదని, విచారణలో ఎవరి ప్రమేయం ఉన్నా అరెస్ట్ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయితే ఇప్పటి వరకు అధికారుల వరకు మాత్రమే విచారణ, అరెస్ట్‌లు జరుగగా.. అధికారుల వెనక ఉన్న అప్పటి బీఆర్ఎస్ నేతలు ఎవరనేది మాత్రం దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది. మరోవైపు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ లీగల్ సెల్ చైర్మెన్ దేవరాజు గౌడ్‌కు సిట్ బృందం నుంచి ఫోన్ వచ్చింది. దీంతో ఈరోజు బుధవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన పీఎ కరుణాకర్ రెడ్డి, డ్రైవర్ అశోక్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ సిట్ ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో పలుమార్లు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఇంటిపై పోలీసుల రైడింగ్ కూడా జరిగింది.

## బోనాల శుభాకాంక్షలు తెలిపిన రేవంత్

### పండగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని సూచన

హైదరాబాద్,జూన్ 25: బోనాల ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆషాడ మాసం బోనాల ఉత్సవాలతో తెలంగాణలో పండుగ వాతావరణం మొదలవుతుందని అన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాక్షించారు. చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం సమర్పించడంతో జంటనగరాల్లో బోనాల సందడి నెలకొంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరుకున్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా అమ్మవారి దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. జంట నగరాల్లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తుల సదుపాయాల కోసం రూ.20 కోట్ల నిధులు విడుదల చేసిందని వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.

# తేజేశ్వర్ కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు

హైదరాబాద్, జూన్25 :

తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో ట్విస్టుల మీద ట్విస్టులు, ఊహించని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే ఈ కేసులో ప్రధాని నిందితుడైన బ్యాంక్ మేనేజర్ తిరుమలరావును పోలీసులు బుధవారం శంషాబాద్ ఎయిర్‌ఫోర్ట్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గద్వేల్‌కు చెందిన సర్వేయర్ తేజేశ్వర్‌ను పెళ్లైన నెల రోజులలోపే భార్య ఏకంగా ఐదు సార్లు హత్య చేసేందుకు ప్రయత్నించింది. ఫైనల్‌గా ఆరోసారి ఆమె అనుకున్నది సాధించింది. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన తేజేశ్వర్ భార్య ఐశ్వర్య.. నెల రోజుల క్రితం తేజేశ్వర్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. కానీ, అంతకంటే ముందు ఐశ్వర్యకు కర్నూల్‌లోని ఓ బ్యాంక్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న తిరుమలరావు అనే వ్యక్తితో సంబంధం ఉంది. తిరుమలరావు పనిచేసే బ్యాంక్‌లో ఐశ్వర్య తల్లి పనిచేసేది. ఈ క్రమంలోనే ఆమెకు, బ్యాంక్ మేనేజర్ తిరుమలరావుకు శారీరక సంబంధం ఏర్పడింది. ఆ తర్వాత తిరుమలరావుకు ఐశ్వర్యతో కూడా పరిచయం అయింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. తిరుమలరావుకి అప్పటికే వివాహం అయినా అతనికి పిల్లలు లేరు. దీంతో.. ఐశ్వర్యను రెండో వివాహం చేసుకోవాలని తిరుమలరావు భావించాడు. అందుకే ఐశ్వర్య కూడా ఒప్పుకుంది. ఇలా ఏకకాలంలో తల్లీ కూతుళ్లతో తిరుమలరావు సంబంధం కొనసాగించాడు. కానీ, గద్వేల్‌కు చెందిన సర్వేయర్ తేజేశ్వర్‌ను ఐశ్వర్య పెళ్లి చేసుకుంది. కానీ పెళ్లైన కొన్ని రోజులకే తిరుమలరావుతో ఐశ్వర్య మళ్లీ టచ్‌లోకి వెళ్లింది. ఎలాగైనా తేజేశ్వర్‌ను వదిలించుకొని నీతో వచ్చేస్తానంటూ అతనికి చెప్పింది. దీంతో తిరుమలరావు, ఐశ్వర్య కలిసి తేజేశ్వర్ హత్యకు ప్లాన్ వేశారు. తిరుమలరావు తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు కొంత మందికి 75 వేల సుపారీ ఇచ్చాడు. అతడి వద్ద డబ్బు తీసుకున్నవారిలో ప్రధాన నిందితుడైన మనోజ్ అనే వ్యక్తి. తేజేశ్వర్ సర్వేయర్ కావడంతో సర్వే పేరుతో అతణ్ని బయటకు తీసుకెళ్లాడు. ఈనెల 17న తేజేశ్వర్ ను ల్యాండ్ సర్వే పేరుతో నగేష్, పరశురాం, రాజు అనే ముగ్గురు వ్యక్తులు ఇంట్లోంచి బయటకు పిలిచారు. కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారు. ముందు సీట్లో కూర్చున్న తేజేశ్వర్ మెడ పట్టుకొని రాజు, పరశురామ్ కత్తితో పొడిచారని తెలిపారు పోలీసులు. ఆ తరువాత డ్రైవర్ సీట్లో ఉన్న నగేష్ తేజేశ్వర్ కడుపులో కత్తితో పొడిచాడన్నారు. చనిపోయిన తరువాత కర్నూలు శివారులో మృతదేహాన్ని పడేశారు. డెడ్‌బాడీని చూసిన తరువాత సుపారీ బ్యాచ్ కి రూ.2లక్షలు ఇచ్చాడు తిరుమలరావు. మర్డర్‌కు ముందు బ్యాంక్ నుంచి తిరుమలరావు రూ.20 లక్షల లోన్ తీసుకున్నాడు. ఆ హత్య తరువాత ఐశ్వర్యతో కలిసి లడఖ్ వెళ్లేందుకు తిరుమలరావు ప్లాన్ వేసుకున్నాడు. అయితే తేజేశ్వర్ కనిపించడం లేదంటూ అతని తమ్ముడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని.. తేజేశ్వర్ ఫోన్ లోకేషన్ ఆధారంగా గద్వేల్ పోలీసులు కర్నూల్‌కు వెళ్లి ఓ చెరువు వద్ద తేజేశ్వర్ మృతదేహాన్ని కనిపెట్టారు. మృతదేహంపై అమ్మ అనే పచ్చబొట్టు ఆధారంగా అది తేజేశ్వర్ మృతదేహంగా నిర్ధారించారు.





## బోనాల ఉత్సవాలకు 20కోట్లు

## విడుదల: మంత్రి పొన్నం

హైదరాబాద్,జూన్ 25:

జంటనగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.20కోట్లు మంజూరు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని 2,783 ఆలయాలకు వివిధ కార్యక్రమాలు నిర్వహణ కోసం నిధులను చెక్కుల రూపంలో జారీ చేసిందన్నారు. ఆషాఢ మాసంలో ముందుగా నగరంలోని గోల్కొండ బోనాలు జూన్ 29న జులై 1, 2 తేదీల్లో బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, జులై 13, 14 తేదీల్లో శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం బోనాలు, జులై 20న లాల్ దర్వాజా బోనాలు.. జులై 23న చార్మినార్ భాగ్యలక్ష్మి బోనాలు, మిగిలిన దేవాలయాల్లో ఈ ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు.

# వరద విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలి....

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**పునరావాస కేంద్రాలను సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలి..**
**నీటి వనరుల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలి..**
**అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో విపత్తుల నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 (అక్షరంన్యూస్)**

వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి విపత్తుల నిర్వహణపై జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి గతంలో ముంపునకు గురైన ప్రతి హ్యాబిటేషన్ ఇంటిలో ప్రజలను మరోసారి వరదలు వస్తే ఎక్కడికి తరలిస్తామనే మైక్రో లెవల్ ప్లానింగ్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా సమీపంలో రిహాబిలిటేషన్ సెంటర్ లను గుర్తించి, అక్కడ అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించాలని, పునరావాస కేంద్రాల సమాచారం ముందుగానే వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అందించాలని, వరద రాగానే ఆ కేంద్రాలకు వెళ్లేలా ప్రజలను సిద్ధం చేయాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 24 గంటల పాటు పని చేసే కంట్రోల్ రూమ్ వెంటనే ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదు నమోదు చేసుకొని సత్వరమే పరిష్కరించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. వరదల గురించి ముందుగానే మనకు సమాచారం అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఉన్న నీటి వనరులను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో, నీటి వనరులకు సమీప ప్రాంతాల్లో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు అందుబాటులో ఉంచాలని, గజ ఈతగాళ్ళ ను పంపే విధంగా జాబితా సిద్ధం చేసి పెట్టుకోవాలని అన్నారు. 300 మంది ఆపద మిత్రల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రణాళిక తయారు చేయాలని, విపత్తుల నిర్వహణ కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలను స్థానికంగా అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల నిర్వహణ, అక్కడ ప్రజలకు అవసరమైన ఆహార సరఫరా, మెడికల్ క్యాంపు ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణకు మున్సిపల్, స్థానిక సంస్థల ద్వారా ప్లానింగ్ చేయాలని అన్నారు.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలో ఉన్న మున్సిపాల్టీలలో వాటర్ లాగింగ్ లేకుండా అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. వరదల సమయంలో క్షేత్రస్థాయి పరిస్థితుల సమాచారం అధికారుల నుంచి వెంటనే తనకు అందాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూలి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ముందు జాగ్రత్త చర్యలు చాలా అవసరమని అన్నారు. లో తట్టు ప్రాంతాల స్థానిక నాయకులతో సమన్వయంతో ఉండాలని, ప్రజలలో అనవసర ఆందోళన సృష్టించవద్దని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని, లోతట్టు ప్రాంతాల్లోనీ రోడ్డు గుంతలు పూడ్చివేయాలని అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి జిల్లాలో పునరావాస కేంద్రాలలో ప్రజలను తరలించినప్పుడు వారికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలకు ముందస్తుగా జిప్ కవర్లు పంపిణీ చేయాలని, ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు వాటిలో భద్రపర్చుకొనేటట్లు తెలియజేయాలని అన్నారు. ప్రతి మండలంలో గజ ఈతగాళ్ళ జాబితా సిద్ధం చేసి పెట్టుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో డీఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**కిచెన్ లో మెనూ ప్రకారం భోజనం శుచికరంగా తయారు చేయాలి..**
**డ్రగ్స్ (మందుల) కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలి.**
**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 (అక్షరంన్యూస్)**

మెరుగైన సేవలతో ప్రజల్లో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, బుధవారం ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న టాయిలెట్స్, డయాలసిస్ వార్డు, ఫార్మసీ స్టోర్, జనరల్ వార్డు, కిచెన్ లను తనిఖీ చేసి, ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పురుషుల మెడికల్ వార్డు లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చింది, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మనం మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, ఏ డ్రగ్ స్టాక్ చివరికి వచ్చినా లేఖ రాసి వదిలేయకుండా వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆసుపత్రిలో కిచెన్ విభాగంపై ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచి, శుచికరమైన ఆహారం అందించాలని, ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్ ద్వారా అవసరమైన రోగులకు రెగ్యులర్ గా నిర్ధారణ పరీక్షలు జరపాలని, పరీక్ష ఫలితాలను సకాలంలో అందించాలని అన్నారు. పరీక్షల రిజిష్టరు ను పరిశీలించి, ఏ ఏ పరీక్షలు చేపడుతున్నది, ఫలితాలు ఇస్తున్న వివరాలు పరిశీలించారు. పరీక్షల కిట్ల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఎటువంటి పరీక్షల నిమిత్తం రాయవద్దని కలెక్టర్ తెలిపారు. సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని అన్నారు.ఈ ఆకస్మిక తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంప్రసాద్, డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భూములకు పచ్చి రొట్ట ఎరువులు పవిత్రమైనవి. .

**వైరా మండల వ్యవసాయాధికారి మయాన్ మంజూఖాన్**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 /వైరా (అక్షరంన్యూస్)

వైరా. వరి సాగు చేసే రైతులు పచ్చి రొట్ట ఎరువు కోసం ప్రభుత్వం సబ్సిడీ పై అందించే జీలుగులు చల్లటం ఎంతో మేలైనదని మండల వ్యవసాయాధికారి మయాన్ మంజూఖాన్ అన్నారు.
మాగాణి,మెట్ట భూమూలకు
పచ్చి రొట్ట ఎరువుల కంటే పవిత్రమైన ఎరువే లేదన్నారు.బుధవారం మండలం లోని దాచాపురం గ్రామం లో జిలుగులు సాగు చేసిన రైతులకు
ఏఓ పలు సూచనలు చేశారు. జీలుగు పచ్చి రొట్ట ఎరువు వలన కర్బన శాతం పెరుగుతుందని, భూమిలో హ్యూమిస్ పెరిగి సేంద్రీయంగా మారుతుందని అన్నారు. జీలుగులు వేయుట వలన భూమిలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు.దీని వలన మనం నాటే మొక్క ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. కనుక పచ్చి రొట్ట ఎరువులు గా ఉపయోగించే జీలుగులు,జనుములు, చల్లి సమయానుకూలంగా (40 రోజుల్లో) కలియదున్ని భూమిని సేంద్రియంగా ఉంచుకోవాలన్నారు.శీలం అంజిరెడ్డి,వ్యవసాయ క్షేత్రం లో జీలుగుల పెరుగుదలను వ్యవసాయాధికారి ,ఏ ఈ ఓ లు పరిశీలించారు. కార్యక్రమం లో ఏ ఈ ఓ సైదులు, రైతులు ముక్కెర చెన్నారెడ్డి,గూడూరు శేషిరెడ్డి,అశోక్ రెడ్డి, పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మాదక ద్రవ్యం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని ..స్కూల్ విద్యార్థులకు పెయింటింగ్ కాంపిటీషన్




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 (అక్షరంన్యూస్)**

అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని బుధవారం ఖానాపురం హవేలీ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ విద్యార్థులకు పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు.ముఖ్యతిదిగా కార్యక్రమంలో పాల్గొన్న టౌన్
ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వాడకంతో కలిగే నష్టాలపై వివరించారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని సూచించారుమత్తు పదార్థాలు అలవాటుపడి యువత మేధాశక్తిని వృథా చేసుకోవద్దని, డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకోవడం దురదృష్టకారమని అన్నారు. దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని గ్రహించాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ ,స్కూల్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# ఖమ్మంలో బీజేపీ చైతన్య సభలకు ముహూర్తం సిద్ధం...

**నేడు ఖమ్మంలో పర్యటించనున్న ఈటెల రాజేందర్.**
**ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమం అవసరం..**
**బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 (అక్షరంన్యూస్)**

1975లో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతవాటిదో నేటి పరిస్థితుల్లో మరింత స్పష్టమవుతోంది అని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరీ కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈనెల 26 వ తేదీన ఖమ్మం పట్టణంలోని మినర్వా గ్రాండ్ హోటల్లో జరగబోయే బీజేపీ చైతన్య సభల నేపథ్యంలో మీడియాకు వివరాలు తెలియజేశారు.
“1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యానికి శరవేగంగా దెబ్బ కొట్టిన ఘోర చీకటి అధ్యాయంగా చరిత్రలో నిలిచిపోయింది. లక్షల మంది నాయకులను అకారణంగా జైళ్లకు తరలించారు. మౌలిక హక్కులు నిలిపివేశారు. అబద్ధాలను ప్రచారం చేశారు. అలా కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీపై బీజేపీ చైతన్యం కలిగించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే రేపు మన ఖమ్మం పట్టణంలో ఒక చారిత్రక సభ జరుగుతోంది,” అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీజేపీ ముఖ్యనేత శ్రీ ఈటెల రాజేందర్ , కేంద్ర మాజీ ఎంపీ శ్రీ అజ్మీరా సీతారాం నాయక్ పాల్గొంటున్నట్లు తెలియజేశారు. “ఈటెల బహుళ అనుభవం కలిగిన నాయకుడు. ఆయన ప్రసంగం ఖమ్మం ప్రజలకు ప్రేరణనిచ్చేలా ఉంటుంది. బీజేపీ గెలిచిన తర్వాత తెలంగాణలో ప్రజాస్వామ్య వ్యవస్థల పునర్నిర్మాణం ఎలా జరగాలి అనే అంశాలను ఆయన స్పష్టంగా వివరిస్తారు,” అని పేర్కొన్నారు.
అదే విధంగా, మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం నగరంలోని మినర్వా గ్రాండ్ హోటల్లో ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభమవుతుందనీ, 2.30 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం 3.30 గంటలకు పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ ప్రారంభమవుతుందని వెల్లడించారు. సభకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారుజిల్లాలోని కార్యకర్తలు, మద్దతుదారులు, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతిఒక్కరూ ఈ చైతన్య సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# టిబి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి..

**. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 (అక్షరంన్యూస్)
టిబి రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఒకటో డివిజన్ కైకొండాయిగూడెం లో ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారత ప్రభుత్వం 2025 నాటికి దేశాన్ని టి.బి. రహితంగా మార్చాలనే లక్ష్యంతో “టి.బి. ముక్త్ భారత్ అభియాన్” ప్రారంభించిందన్నారు. ఈ అభియాన్‌లో భాగంగా ప్రతి టి.బి. బాధితుడిని గుర్తించి, వారికి సరైన వైద్యం, పోషకాహారం, మద్దతు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రభుత్వం టి.బి. రోగుల కోసం “నిక్షయ్ పోషణ యోజన” పేరిట నెలకు 500 రూపాయల పోషకాహార భత్యాన్ని అందిస్తోందని, అలాగే అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. “నిక్షయ్ పోర్టల్” ద్వారా టి.బి. రోగుల రిజిస్ట్రేషన్, ఫాలో అప్ నిర్వహించబడుతోందని అదనపు కలెక్టర్ తెలిపారు.టి.బి. వ్యాధి నివారణకు సమాజం కూడా భాగస్వామ్యం కావాలని, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే పరీక్ష చేయించుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. టి.బి. బాధితులను వివక్షతో చూడకూడదని, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మద్దతు ఇవ్వాలని, వారు మందులు పూర్తిగా తీసుకునేలా చేయడం అత్యంత అవసరమని అన్నారు.టి.బి. పూర్తిగా నయమయ్యే వ్యాధని, దీనికి సరైన సమయంలో గుర్తింపు, నిరంతర వైద్యం అవసరమని, మనం ప్రతి ఒక్కరం జాగ్రత్తగా ఉండటం ద్వారా టి.బి. వ్యాధిని నివారించగలమని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, గ్రానైట్ అసోసియేషన్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల అభివృద్ధికి బ్యాంకులు దోహదపడాలి....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**వేంసూర్ మండలం అడసర్లపాడు, కందుకూరు గ్రామాల్లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ నూతన బ్రాంచ్ లను ప్రారంభించిన మంత్రి తుమ్మల..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ వేంసూర్ /జూన్ 25 (అక్షరంన్యూస్)





రైతుల అభివృద్ధికి బ్యాంకులు తమ వంతు సహకారం అందించి దోహదపడాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు, బుధవారం వేంసూర్ మండలం అడసర్లపాడు, కందుకూరు గ్రామాల్లో పర్యటించి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ నూతన బ్రాంచిలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి బ్యాంకులు సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు. పంట రుణాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడే విధంగా వ్యవసాయ
టర్మ్ రుణాలు, వ్యవసాయ సంబంధిత రంగాల అభివృద్ధికి రుణాలను నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన సహకార బ్యాంక్ బ్రాంచీలు స్థానిక రైతాంగానికి మేలు చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, బోనస్, పంట నష్ట పరిహారం వంటి వివిధ కార్యక్రమాలను రావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, డిసిసిబి డిజిఎం వేణుగోపాల్ రావు, సర్వేశ్వర్ రావు, ఏజిఎం చందు రావు, మేనేజర్లు నాగలక్ష్మి, రజిత, అలీమ్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు ఇద్దరు క్రీడాకారుల ఎంపిక





**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 25:**
జాతీయ కబడ్డీ ఛాంపియన్షిప్-2025 అండర్-18 పోటీలకు జిల్లా నుండి జశ్వంత్ (బాలురు), యు.సంతోషి(బాలికలు) ఎంపికయినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు వై.కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గట్టయ్య, కోశాధికారి ఉప్పలయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరఖాండ్ రాష్ట్రం లోని హరిద్వార్లో ఈ నెల 28 నుండి జూలై 1వ తేది వరకు జరుగనున్న జాతీయ కబడ్డీ చాంపియన్షిప్ పోటీలలో ఇదరు క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు

# ఇసుక ట్రాకర్ పట్టివేత



**జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)జూన్ 25:**
ఎలాంటి అనుమతులు లేకుండ మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామ శివారులోని కమ్మరి వాగు నుండి ట్రాక్టర్ లో ఇసుక తరలిస్తున్న పతేషాపూర్ గ్రామానికి చెందిన ఉప్పోజు దామోదరు ను పోలీసులుబు దవారం పట్టుకొని ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ట్రాక్టర్ ను పట్టుకున్న వారిలో ఏఎస్ఐఐ బత్తిని కటమల్లు, కా నిస్టేబుళ్లు సాయికుమార్, సురేష్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి.నరేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అనుమత లు లేకుండ ఇసుక రవాణా చేసినట్లయితే ట్రాకర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి సంబందిత అధికారులకు అప్పగిస్తామని తెలిపారు.

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం...





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య...**
**పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ..**
**చింతకాని మండలం వందనం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 (అక్షరంన్యూస్)

చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం చింతకాని మండలం వందనం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, వంటగది, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా బోధన ప్రక్రియను పరిశీలించారు. పాఠశాలలో మొదటి తరగతి, ఐదవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులతో కలెక్టర్ ఇంగ్లీష్ లో మాట్లాడారు. పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కొత్త వర్క్ బుక్స్ లను కలెక్టర్ పంపిణీ చేశారు. నాణ్యమైన విద్యా బోధనతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందిస్తున్నామని తెలిపారు.విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని, తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపుతుంటారని, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు . కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తులో గొప్ప ఉద్యోగాలు సాధించుకోవచ్చు అని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం అన్నం, కూరలు, కోడిగుడ్డు నాణ్యతను పరిశీలించారు.
కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# వైద్య సిబ్బందికి చిన్నపిల్లల్లో టీబీ వ్యాధిని ఎలా గుర్తించాలి అనే దానిపై శిక్షణ



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ అలర్ట్ ఇండియా వారి సారథ్యంలో
డాక్టర్ రత్నమనోహర్ సమక్షంలో తల్లాడ మండలంలోని వైద్య సిబ్బందికి చిన్నపిల్లలో టీబీ వ్యాధిని ఎలా గుర్తించాలి అనే దానిపైశిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రత్న మనోహర్ మాట్లాడుతూ టీబి వ్యాధి అనేది పెద్దవాళ్లలోనే కాదు పిల్లలలో కూడా వస్తుందని పిల్లల్లో కూడా లక్షణాలను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లేదా జిల్లా క్షయ నిర్మూలన కార్యాలయానికి పంపించాలని చిన్నపిల్లలలో టీబీ వ్యాధిని గుర్తించడానికి సహకారాన్ని అందిస్తున్న టీబీ అలర్ట్ ఇండియా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిబి అలెర్ట్ ఇండియా జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్, పిహెచ్ సి టీబీ నోడల్ అధికారి పెద్ద పుల్లయ్య, టీబీ చికిత్స సూపర్వైజర్ వై సురేష్ మండలంలోని పల్లె దవఖాన డాక్టర్%ం% , నర్సింగ్ ఆఫీసర్ స్టాప్ ఏఎన్ఎమ్స్ మరియు ఐసిడిస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాని ఆదర్శంగా నిలుపాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**వన మహోత్సవానికి నర్సరీలలో మొక్కలు సిద్ధం చేయండి...**
**మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యచరణ...**
**చింతకాని మండలం వందనం గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25( అక్షరంన్యూస్)



పచ్చదనం పెంపొందించేందుకు నిర్వహించే వన మహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సంబంధిత శాఖల అధికారులు మొక్కలు సిద్ధం చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ చింతకాని మండలంలో బుధవారం పర్యటించారు. వందనం గ్రామంలోని నర్సరీ ని సందర్శించి, నర్సరీ అంతా కలియతిరిగి మొక్కలను పరిశీలించారు. జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని, మొక్కల సంరక్షణకు చేయాల్సిన కార్యచరణ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాకు ఆదర్శంగా నిలపాలన్నారు. గతం కంటే స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో ప్రతి శాఖ, వారికి కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్ మొదలైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు నిర్వహించాలన్నారు. 2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు పెట్టడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటే స్థలం ట్యాగ్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో లక్ష్యం చేరుకునేందుకు అవసరమైన మేర గుంతల తవ్వకం పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద సర్వైవల్ రేట్ అధికంగా ఉండే మొక్కలు నాటడానికి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. వార్డు అధికారులు తమ వార్డు పరిధిలో మొక్కలు నాటడం వాటి సంరక్షణకు బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇళ్లకు పంపిణి చేసే మొక్కల పెంపకం సైతం అధికారులు పరిశీలించాలని మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్ష ణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం కలెక్టర్, వందనం గ్రామంలోని స్వయంభు శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంను దర్శించుకున్నారు. ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఆశ్వీరాదం ఇచ్చి స్వామివారి శేషవస్త్రం, తీర్థాప్రసాదాలు కలెక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, చింతకాని ఎంపీడివో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రజక సంఘం ఆధ్వర్యంలో మడేల్ ఈశ్వర్ స్వామి బోనాల కార్యక్రమం



**ఓదెల/ పెద్దపల్లి జూన్25(అక్షరం న్యూస్)**
ఓదెల మండల లోని కొలనూరు గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో రజక కులస్తుల ఆరోగ్య దైవమైన మడేల్ ఈశ్వర స్వామి బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రజక సంఘం మహిళలు బోనాలు ఎత్తి వాడ వీధుల్లో ఊరేగింపుగా శివశక్తుల పూరకాలతో డప్పు సప్పుల్లా వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి పాల్గొన్నారు ఉత్సవ కమిటీ సభ్యులు సంజీవరెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరు కుమార్ బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి నల్ల మనోహర్ రెడ్డి బైరి రవి గౌడ్ చెప్పుల మధు యాదవ్ కోలానూరు రజక సంఘం అధ్యక్షులు కొల్లూరు శంకర్ ఉపాధ్యక్షుడు అంతగిరి కొమురయ్య జిల్లా నాయకులు మదనయ్య చందు దురిసెట్టి శ్రీను తోటపల్లి రాజకుమార్ ఎనగందుల గోపాల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



# మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా

## www.ceir.gov.in CEIR అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి




**రామగుండం కమిషనరేట్ పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 120 మొబైల్ ఫోన్లను (సుమారు 18 లక్షల విలువగల) బాధితులకు అందజేత.**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న/ దొంగాలించబడిన సెల్ ఫోన్ ల స్వాధీనంకు సంబందించి సిపి గారి ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ బాబు రావు నేతృత్వంలో రామగుండము కమీషనరేట్ సీసీఎస్, ఐటీ సెల్ బృందాలు స్వాదినం చేసుకొన్నా సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న / దొంగలించబడిన సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్. చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సీఈ ఐఆర్ గురించి వివరిస్తూ.... దొంగతనం కాబడిన కానీ లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ ల ఆచూకీ కోసం సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, లిరామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 6683 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఇందులో ఇప్పటి వరకు 2020 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందనిలి, గత కొంతకాలంగా సిసిఎస్ ,ఐటి సెల్ పోలీసులు శ్రమించి మరో సుమారు లి120లి ల సెల్ ఫోన్ల ను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, రామగుండము పోలీస్ కమీషనరేట్ లో తేది 19-04-2023 నుండి ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలకం అయ్యిందని ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా, నగదు చెల్లింపులు చేయాలన్నా, ఏదైనా దరఖాస్తు చేసుకోవాలన్నా, మొబైల్ ఫోన్ పైనే ఆదారపడుతున్నామని అన్నారు. ఫోన్ పోయిన లేదా దొంగిలించబడిన ఫోన్ లను వెతికి పెట్టడానికి కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందని అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ %జజు×=% అనే అప్లికేషన్ ద్వారా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టి చరవాణి లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు. ఈ అప్లికేషన్ ముఖ్యంగా మొబైల్ ఫోన్ పోయినప్పుడు అట్టి మొబైల్ ఫోన్ పట్టుకోవాడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పోర్టల్ అనేది ప్రజలకు వారి మొబైల్ ఫోన్లు పోయిన లేదా దొంగిలించబడిన సందర్భాల్లో వెంటనే పోలీసులకు తెలియజేసి, వాటిని తిరిగి పొందేందుకు సహాయపడుతుంది. పోర్టల్లో ఎంటర్ చేసిన ఫోన్ వివరాలు ఇతర రాష్ట్రాల్లో, ఇతర నెట్వర్క్లలో ఉపయోగించగలగకుండా బ్లాక్ చేస్తుంది, దీంతో ఆ ఫోన్ వాడటం కష్టమవుతుంది. ఈ విధానం వల్ల చోరీలు తగ్గే అవకాశం ఉంది మరియు ఫోన్లు తిరిగి పొందడం సులభమవుతోంది అన్నారు. ఫోన్ యజమానులు తమ ఫోన్లు తిరిగి పొందినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు శాఖకు



ధన్యవాదాలు తెలుపుతూ, తమ జీవితాలలో ఈ సాయాన్ని చాలా విలువైనదిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు. స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు,సిసిఎస్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎస్ఐ లు ఏ మధుసూదన్ రావు, కే నరేష్, బి జీవన్, ఎం చంద్రశేఖర్, ఎం శివకేశవులు, ఎన్ శ్రీధర్, ఐటీ సెల్ కోఆర్డినేటర్ కో- ఆర్డినేటర్ హెడ్ కానిస్టేబుల్ రాము,సిసిఎస్ సిబ్బంది , ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు

# డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం..

### వైద్య శిబిరం పోస్టర్ను ఆవిష్కరించిన మంత్రి

**హుస్నాబాద్/సిద్దిపేట జూన్ 25(అక్షరం న్యూస్)**



హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే (జూలై 01మంగళవారం) సందర్భంగా పట్టణంలోని బురుజు ప్రక్కన గల రైతు బజార్ లో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్ లో స్థానిక ఎమ్మెల్యే ,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నీ ఆహ్వానించి వారి చేతుల మీదుగా ఉచిత వైద్య శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ శిబిరం లో 15 మంది వైద్యులు వివిధ విభాగాలకు చెందిన సేవలను అందించనున్నారు.కావున ఈ శిబిరం ను ప్రాంత ప్రజలు వినియోగించుకోగలరు అని అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్,అధ్యక్షడు డా.కోండి సప్త ఋషి,ప్రధాన కార్యదర్శి డా.రమాదేవి, కోశాధికారి సందీప్ కుమార్,సలహా దారులు డా.ఎల్.ధర్మ నాయక్, జాగిరి తిరుపతి తదితరులు తెలిపారు..

# రామగుండం రైల్వే అధికారులకు సిఐటియు సమ్మె నోటీసులు సమర్పణ

### జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రైల్వే కార్మికులు పాల్గొనాలని సిఐటియు నాయకుల పిలుపు!

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సిఐటియు అనుబంధ తెలంగాణ రైల్వే క్యాజువల్, కాంట్రాక్ట్, ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రామగుండం రైల్వే సి %డ% ఎం వేగన్ వర్క్ షాప్ ఇన్చార్జి అయిన ఎడిఎంఈ మల్లికార్జున్ రావు, ఎస్ఎస్ఈ పాండు మరియు రామగుండం రైల్వే స్టేషన్ మేనేజర్ కు సమ్మె నోటీసులు అందజేశారు. 2025 జూలై 9న దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్ల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణను నిలిపివేయాలని, కనీస వేతనాన్ని 26,000గా నిర్ణయించాలని, కనీస పెన్షన్ 9000, రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్, ఈఎస్ఐ వర్తింపజేయాలని, రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, నేషనల్ ఎస్సెట్ మానిటైజేషన్ పైప్ లైన్ (ఎన్ ఎంపి) పేర రైల్వేలకు ఉన్న స్థిరాస్తులను ప్రైవేటు వ్యక్తులకు సంస్థలకు కట్టబెట్టే చర్యలను నిలిపివేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం చేయబోతుంది. ఈ దేశభక్తియుతమైన సమ్మెలో రైల్వే లో పనిచేస్తున్న ఉద్యోగులు, పర్మినెంట్ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ బిక్షపతి కోశాధికారి ఎం రామాచారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రామగుండం కమిటీ గౌరవ అధ్యక్షులు మరియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మరియు యూనియన్ సలహాదారు ఎన్ బిక్షపతి, ఉపాధ్యక్షులు ఎండి యాసిన్, ప్రధాన కార్యదర్శి బొంకూరి మహేష్, కోశాధికారి కనుగుంట్ల తిరుపతి, లాలు నాయక్ వినోద్ పాల్గొన్నారు.

# కరెంటు అంతరాయంపై సిబ్బందిని నిలదీసిన లక్ష్మీపురం గేట్ ప్రజలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 25 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

14వ డివిజన్ లక్ష్మి పురం ఎలకలపల్లి గేట్ ప్రాంతంలో కరెంటు తీవ్ర అంతరాయంపై లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో కరెంటు బిల్ కలెక్షన్ వచ్చిన సీనియర్ అసిస్టెంట్ మల్లేశం జూనియర్ లైన్మెన్ వెంకటేశం సిబ్బందిని స్థానికులు నిలదీశారు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ ప్రజలు నిత్యం కరెంటు సమస్యతో ఇక్కడ ఇండ్లలోని టీవీలు ఫ్రిజ్జులు ఫ్యాన్సు ట్యూబ్ లైట్స్ బల్బులు వగైరా వగేరా వస్తువులు కరెంటు అంతరాయం వచ్చుకుంటూ పోవడం పవర్ ఎక్కువ రావడంతో ఎక్కువ తక్కువ కరెంటు రావడం వల్ల ఈ ప్రాంత వాసుల వస్తువులు చెడిపోవడం జరుగుతుందని అదేవిధంగా పిల్లలు పెద్దలు దోమల బారిన పడి విష జ్వరాల కు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి విద్యుత్ అంతరాయం లేకుండా ఇవ్వాలని ఇచ్చేవరకు ఈ ప్రాంతంలో విద్యుత్ బిల్ వసూలు చేయొద్దని వారిని అడ్డుకున్నారు. వారు అధికారులకి ఈ యొక్క సమస్యపై సమాచారాన్ని తెలియజేసే వారికి వినతి పత్రం ద్వారా సంబంధించిన అధికారులకి పంపించడం జరిగింది జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కన్నూరి శంకర్ మున్సిపల్ ఎస్సీసీఎల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చిలుముల రమేష్ కనకయ్య కొలిపాక రవి బడుగు శ్రీనివాస్ అజయ్ ముత్యాల రాయమల్లు మరియు మహిళలు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు నో చెప్పండి సమాజాన్ని కాపాడండి

### – పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్

**ఓదెల/ పెద్దపల్లి జూన్25(అక్షరం న్యూస్)**

పొత్కపల్లి హైస్కూల్ విద్యార్థులతో పొత్కపల్లి పోలీసుల ఫ్లాష్ మాబ్. నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజం కలిసి రావాలని "ఇది ఒక వ్యక్తిని చంపడమే కాదు, సమాజంలోని అన్ని రకాల సమస్యలకు దారితీస్తుంది. డ్రగ్కు నో చెప్పడంలో యువత అప్రమత్తంగా ఉండాలి మరియు బాధ్యతగా ఉండాలి" అని పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా బుధవారం పొత్కపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పొత్కపల్లి సెంటర్లో ఫ్లాష్ మాబ్/ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని ఆయన అన్నారు. భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ తీసుకుని వాహనాలు నడిపితే రోడ్డు ప్ర మాదాలు సంభవిస్తాయన్నారు. సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలుపాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.



స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పొత్కపల్లి హైస్కూల్ అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నవజాత శిశు సంరక్షణ ప్రత్యేక యూనిట్ ఏర్పాటుకు చర్యలు...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి**

**డ్రగ్ స్టోర్, ల్యాబ్ రికార్డులను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేయాలి**

**గంట సమయంలో ల్యాబ్ రిపోర్ట్ లు వచ్చేలా చర్యలు**

**నవంబర్ నాటికి 355 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తి**

**గోదావరిఖని జనరల్ ఆసుపత్రి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జనరల్ ఆసుపత్రి లోని పిడియాట్రిక్ విభాగంలో నవజాత శిశు సంరక్షణ ప్రత్యేక యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. బుధవారం రామగుండం జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న డ్రగ్ స్టోర్, సెంట్రల్ ల్యాబ్, చిన్నపిల్లల విభాగం, ఆర్ట్ సెంటర్, చర్మ చికిత్స ఓటి, ఇతర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి చిన్నపిల్లల విభాగంలో నవజాత శిశు సంరక్షణ ప్రత్యేక యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లల కోసం అవసరమైన వార్మర్లను వెంటనే కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జనరల్ ఆసుపత్రిలో డ్రగ్ స్టోర్, ల్యాబ్ వైద్య పరీక్ష రికార్డులను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేయాలని అన్నారు. ల్యాబ్ నుంచి వైద్య పరీక్షల ఫలితాలు గంట సమయంలో వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్ స్టోర్ లో గడువు ముగిసిన మందులు పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ సేవలు మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. నంతరం 142 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 355 పడకల ఆసుపత్రి పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం మూడవ అంతస్తు స్లాబ్ పని పూర్తి అయిందని, నవంబర్ నాటికి పూర్తి స్థాయిలో ఆసుపత్రి నిర్మించి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సింగరేణి వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్, గోదావరిఖని ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో జూలై 9 న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

### – జేఏసీ సంఘాల నాయకుల పిలుపు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కొత్త లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని, ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా మరియు సింగరేణి లో కొత్త గనులు కెటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో సింగరేణి జేఏసీ సంఘాల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9 న సింగరేణి లో దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని వారు కార్మికుల కు పిలుపు నిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు, టిబి జికేఎస్ మరియు ఐఎఫ్టీయు సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ధర్మపురి, తుమ్మల రాజారెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, కే.విశ్వనాథ్ తో పాటు జేఏసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు రామ్ నారాయణ జన్మదిన వేడుకలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్ టి పి సి మాజీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మంగళంపల్లి రామనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం టౌన్షిప్ లోని అసోస యేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించారు. అనంతరం కేకు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్టిపిసి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆకుల రామకృష్ణ ప్రధాన కార్యదర్శి ఎస్ ముత్యాలు డాక్టర్ దుర్గం నరసయ్య సురేందర్ గౌడ్ ముఖిద్ ఏడిల్లీ వెంకటేశ్వర్లు, డి లాలయ్య బండారి కనకయ్య కొలిపాక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామనారాయణ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన తర్వాత కూడా విశ్రాంత ఉద్యోగులు అందరూ ఐక్యమై జన్మదిన వేడుకలు జరపడం అభినందనీయమని తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు



# పరామర్శ...

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:**

– వెల్గటూర్ మండల కేంద్రంలో ఓ పత్రికలో పనిచేస్తున్న రిపోర్టర్ జూపాక కిరణ్ ను మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పరామర్శించారు. మండల కేంద్రంలోని కిరణ్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాగా,కడుపు నొప్పితో గత కొన్ని రోజులుగా చికిత్స పొందిన కిరణ్ ఇటీవలనే హాస్పిటల్ నుంచి డిశ్చార్జయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంచెందర్ గౌడ్,జూపాక కుమార్,మూగల సత్యం, పెద్దూరి భరత్,రంగు తిరుపతి, బందెల నరసయ్య,ఎర్రోళ్ల మహేష్,కనపర్తి సుదాకర్ రావు,గుండ జగదీశ్వర్, కొప్పుల సురేష్,భుపెల్లి జానీ,నక్క సురేష్, ద్యావన పల్లి శివారాజం,ఒల్లల విజయ లక్ష్మి,చెన్న చంద్ర మౌళి,లావణ్య,మూగల భాను,గుమ్ముల అజీత్, మంత్రి మహేష్,మంత్రి రాజు,తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**–సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 23 అక్షరం న్యూస్:**

మావోయిస్టుల తో సంభందాలు ఉన్నాయని ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్గఢ్ లో కర్రె గుట్టలో ఉన్న ఆదివాసి ప్రజలను కేంద్ర ప్రభుత్వం మారణహోమం సృష్టించి వేలాది మంది ఆదివాసీ గిరిజన ప్రజలను చంపుతుందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి డిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హెచ్చరించారు. మంగళవారం కే ఎల్ మహేంద్ర భవన్ లో జరిగిన సిపిఐ రామగిరి మండల మహాసభలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి రావు సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మార్చి 2026 లోపు దేశంలో మావోయిస్టులను లేకుండా మట్టు పెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ను, ఆదివాసీ గిరిజన ప్రజలను మారణహోమం సృష్టించి చంపుతుందని ఆయన విమర్శించారు. ఛత్తీస్గఢ్ లో కర్రె గుట్ట లో ఉన్న మావోయిస్టుల తో పాటు ఆదివాసి ప్రజలను అకారణంగా కేంద్ర బలగాలను రంగంలోకి దింపి చంపుతున్నారని, ఎంతో మంది అమాయక ప్రజలు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. మావోయిస్టులు ఈ దేశ ప్రజలని, వారు ఎక్కడ నుండో రాలేదని, ఎక్కడైతే అణిచివేత ఉంటుందో అక్కడి ప్రజల రక్షణ కోసం, వారి హక్కుల సాధన కోసం మావోయిస్టులు ఉంటూ ప్రజల అణిచివేత కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, ఆరు నెలల పాటు కాల్పులు విరమణ చేశామని మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం కు లేఖ రాశారని, అదేవిధంగా సిపిఐ పార్టీ కూడా కేంద్ర ప్రభుత్వం కు లేఖ రాయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఐనా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేసేది లేదని 2026 మార్చి లోపు మావోయిస్టుల ను అంతం చేయడమే కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని ఆయన ప్రకటించడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్పోరేట్ కంపెనీల కు ఖనిజ సంపదను దోచి పెట్టడానికే ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజన ప్రజలను, మావోయిస్టుల ను బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తూ మారణహోమం సృష్టించి ప్రజలను భయాందోళనలకు గురి చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ మొండి వైఖరి విడనాడి ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి సిపిఐ పార్టీ లీడు తీసుకొని డిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు. అదే విధంగా దేశం లో సిపిఐ పార్టీ ఆవిర్భావం జరిగి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2025 డిసెంబర్ 26 లోపు సిపిఐ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ మహాసభలను జరుపుకోవాలని, నూతన నాయకత్వం తో దేశ వ్యాప్తంగా ప్రజల సమస్యల్ని పరిష్కరించడం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ జాతీయ సమితి నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా ఈ నెల 28 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా నాలుగవ మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి మహాసభ లను ప్రజలు కార్మికులు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య సిపిఐ, ఏఐటియుసి నాయకులు జూపాక రామచందర్, ఎం ర్ సీ రెడ్డి, క్రాంతి, డీటీ రావు, ఇప్ప గంగాధర్, సాంబశివ రెడ్డి, రంజిత్, మొండయ్య, రాజేందర్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు...





## కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా బండ మాధురి

**–ప్రజా సేవలో తండ్రి బాటలో కూతురు నడవడం అభినందనీయం**

**– మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 25 అక్షరం న్యూస్:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కల్వచర్ల గ్రామ ఉపసర్పంచ్ గా సేవలు అందించి అనారోగ్యం కారణంతో శివైక్యం అయిన బండ ప్రసాద్ కూతురు తన నాన్న గారి సేవ వారసత్వాన్ని అందిపుచ్చుకొని తను చదువుకొన్న న్యాయవాది వృత్తి ద్వారా న్యాయ సేవ చేయదానికి బండ మాధురి ముందుకు రావడం జరిగింది.ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనడం జరుగుతుంది. సోమవారం హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీను బాబు ఆశీస్సులతో టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ చేతుల మీదుగా హైకోర్టు ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్ టి ఐ జాయింట్ కన్వీనర్ గా నియామక పత్రం తీసుకోవడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి సహాయం చేస్తామని అలాగే తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొంటానని తెలుపుతూ ఇట్టి నియామానికి కృషి చేసిన సింగరేణి ఆడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ చందుపట్ల రమణ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కల్వచర్ల గ్రామానికి చెందిన బండ మాధురి నియామకం పట్ల మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన అభినందనలు తెలిపారు.

## రక్షణతో పని చేద్దాం ఉత్పత్తి లక్ష్యాలు సాధిద్దాం సహకరించిన సిబ్బందికి ధన్యవాదాలు

**– మేనేజర్ పదోన్నతి పై వెళ్తున్న సేఫ్టీ అధికారి భావోద్వేగం**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం డివిజన్ 3 పరిధిలోని ఓసిపి వన్ గని మేనేజర్ గా పదోన్నతి పై వెళ్తున్న సేఫ్టీ ఆఫీసర్ రావుల పాపయ్యను మైనింగ్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. బుధవారం ఓసిపి త్రీ గని ఆవరణలోని వీడ్కోలు సమావేశం జరిగింది. శాలువాలతో మైనింగ్ సిబ్బంది సత్కరించిన అనంతరం పాపయ్య మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. తనకు జరిగిన సన్మానం జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు.రక్షణతో పనిచేసి ఉత్పత్తి లక్ష్యాలను సాధిద్దామని అన్నారు.సింగరేణి సంస్థ పురోగతికి కార్మికులు, అధికారులు ఐక్యతతో పనిచేయాలని సూచించారు.సింగరేణి లక్ష్యసాధనలో మైనింగ్ సిబ్బంది పాత్ర మరువలేనిదని కొనియాడారు. పనిలో అంకితభావం, సమిష్టి కృషితో పనిచేయడం ద్వారా అధికోత్పత్తి సాధించవచ్చునని అన్నారు. తన పదవి కాలంలో సహకరించిన మైనింగ్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ సిబ్బంది నాయకులు మాదాసి రామమూర్తి ,డి.శ్రీనివాస్, చల్లా రవీందర్ రెడ్డి, అజయ్, రాజన్న, రమేష్ బాబు, రాజేష్, లవ కుమార్, విజయకుమార్, వెంకటేష్, గౌస్, రామకృష్ణప్ప, గురు చరణ్, జనగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి వ్యాపారి తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రతి వ్యాపారి తప్పనిసరిగా డి – ఓ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం ట్రేడ్ లైసెన్స్ లపై 48 వ డివిజన్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో ఉన్న దుకాణ దారులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. డి %ఓ ట్రేడ్ లైసెన్స్ తో వ్యాపారులు పొందే ప్రయోజనాలను ఆయన వారికి వివరించారు. అలాగే వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వివిధ చోట్ల మురుగునీటి కాలువల్లో పూడిక తీత , గోడలపై సందేశాత్మక చిత్రాలతో పెయింటింగ్స్ వేయడం తదితర పనులు కూడా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , వార్డు అధికారులు , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు ఆత్మీయ సన్మానం



**జ్యోతి నగర్ఎన్టిపిసి, జూన్ 25: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల – నగేష్ దంపతులకు ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దళిత సేవారత్న అవార్డును రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా బుధవారం ఎన్టీపీసీలోని సమతా గ్రంథాలయంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న హాజరై దుర్గం ప్రమీల – నగేష్ దంపతులకు స్వీట్ తినిపించి సావిత్రిబాయి పూలే, పెరియార్ జీవిత చరిత్ర పుస్తకాలను బహూకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గం ప్రమీల నగేష్ దంపతులకు దళితసేవా రత్న అవార్డు రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని మనసారా కోరు కుంటున్నామని తెలిపారు. దుర్గం ప్రమీల– నగేష్ దంపతుల లాగా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మెలగాలని సూచించారు. మనుషులుగా మానవత్వంతో ముందుకు సాగుతూ ఆపదలో ఉన్నటువంటి సాటి వారిని ఆదుకునే విధంగా ఉండాలని తెలిపారు. అనంతరం సన్మాన గ్రహీతలు దుర్గం ప్రమీల – నగేష్ దంపతులు మాట్లాడుతూ తనకు సన్మానం చేసిన సమతా సైనిక దళ్ సమతా ఫౌండేషన్ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డు తాముొక్కరికే సొంతం కాదని, తమతో కలిసి పనిచేస్తున్న, తమకు సహకరిస్తున్న సమతా సైనిక్ దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులందరికీ చెందుతుందని తెలిపారు.ఈ అవార్డుతో సామాజిక బాధ్యత మరింత పెరిగిందని శక్తివంచన మేరకు సమాజ సేవలో ముందు ఉంటామని తెలిపారు. అవార్డు ఎంపికకు సహకరించిన డాక్టర్ లక్ష్మి దేవి నర్సయ్యకు పసుల రామ్మూర్తికి, అవార్డును అందజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులు బీముల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శివప్రసాద్, గూడూరి లవన్ కుమార్, గన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి నిరంతరం కష్ట పడతా.

**గాంధీభవన్‌లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ గా నియామక పత్రం అందుకున్న నాగా సీతారాములు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 25 జూన్/ అక్షరం న్యూస్:**

హైదరాబాద్ గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన టీపీసీసీ కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ భట్టి విక్రమార్క ఇటీవల నియమితులైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను ఎలాంటి తప్పుకుండా పాటిస్తూ పార్టీ విధి విధానాలకు కట్టుబడి ఉంటానన్నారు. పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకుని సమిష్టిగా ముందుకు వెళ్తానని, కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు వస్తుంది అని చెప్పడానికి తానే నిదర్శనమన్నారు. స్టూడెంట్ ఆర్గనైజేషన్ నుండి మొదలై మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల వరకు ఎన్నో ఒడిదుడుకులు, ఒత్తిళ్ళు, అవమానాలు, అరెస్టులు, ఉద్యమాలు అన్ని చూసుకుంటూ కేవలం పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం కోసం గత 3 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగిన తనకు గతంలో టీపీసీసీ మెంబర్ గా ఇప్పుడు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ ఆశావాహుడిగా ఉండి తనకు టికెట్ దక్కనప్పటికి అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు ఎన్నికల్లో పార్టీ లైన్ దాటకుండ ప్రచారం చేసిన వ్యక్తిత్వం తనదన్నారు. కష్టపడి పని చేస్తే అధిష్ఠానం గుర్తుంచి సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మహా వృక్షమని, ఆ నీడలో అందరం కలిసి సమిష్టిగా పని చేస్తామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, చైర్ పర్సన్ సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరావు పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి , రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి లకు నాగా సీతారాములు కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారం

**– అమ్మ పేరుతో ఒక మొక్క జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి**

**ఓదెల/ పెద్దపల్లి జూన్25 (అక్షరం న్యూస్)**

పర్యావరణంలో మనుగడ సాగిస్తున్న జీవరాశు లన్నింటికీ మొక్కలతో కూడిన ప్రకృతే ఆధారమని ఏక్ పేడ్ మాకే నాం కార్యక్రమ బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో మంగళవారం అమ్మపేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా సంజీవరెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రపంచ పర్యావరణానికి పెనుభూతంగా మారిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి కాలుష్యరహిత భారత్ స్థాపనకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడానికి వర్షాకాలం అనువైన సమయం, ప్రతీ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని సూచించారు. చెట్లను ఇష్టానుసారంగా ధ్వంసం చేయడంవల్ల ప్రకృతిలో వైపరీత్యాలు సంభవిస్తున్నాయని అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణంలో సమతుల్యత దెబ్బతినడం వల్ల నానాటికీ ఎండ వేడి తీవ్రత పెరుగుతోందని, మొక్కలు నాటి చెట్లుగా ఎదిగేలా చేయడమే ఇందుకు తగిన పరిష్కారమనిచెప్పారు. దీన్ని గ్రహించిన దేశప్రధాని నరేంద్రమోదీ మొక్కల ప్రాధాన్యతను చాటేలా కార్యక్రమాలు రూపొందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్



జిల్లా ఉపాధ్యక్షురాలు నిర్మలదేవి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు నాగరాజు నారాయణస్వామి సుల్తానాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సంతోష్ తోపాటు విన్న ప్రధాన కార్యదర్శి చౌదరి మహేందర్ మాజీ సర్పంచ్ కైరు మున్సిసా డాక్టర్ తాజ్ పుల్ల సదయ్య అనిల్ రావు దాత రాకేష్ లీక్షపతి కొంగరి అనిల్ సత్యారెడ్డి తోపాటు శంకర్ నాయకులు బిజెపి పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# విలేకరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.



**– బి.ఆర్.ఎస్.మండల అధ్యక్షులు గంప రాంబాబు.**

**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 25/అక్షరం న్యూస్:–**

రాజకీయ నాయకుల అవినీతి అక్రమాలపై కలం మెత్తిన తాడ్వాయి మండలానికి చెందిన ప్రము ఖ దినపత్రిక విలేకరిపై కాంగ్రెస్ నాయకులు భౌతి క దాడి చేసి గాయపరచడాన్ని వెంకటాపురం బి. ఆర్.ఎస్.మండల అధ్యక్షులు గంప రాంబాబు బుధవారం తీవ్రంగా ఖండించారు.పాత్రికేయు లపై దాడులు ప్రజాస్వామ్యానికి పత్రిక స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తాయన్నారు.ప్రజాస్వామ్యవా దులందరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు.దాడు లను అణచకపోతే భవిష్యత్తులో ప్రజల తర పున ప్రశ్నించే వారే ఉండరని అన్నారు.కాంగ్రెస్ నాయకుల గూండాగిరిపై మంత్రి సీతక్క నోరు విప్పాలన్నారు.పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగించే వారు ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాల న్నారు.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సీతక్క పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన నిందితులను చట్ట ప్రకారం శిక్షించి విలేఖరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పత్రికాముఖంగా కోరారు.

# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**నగరంలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..**

**సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి..**

**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల...**

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 (అక్షరంన్యూస్ )**

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో టి.యు.ఎఫ్. ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో అవసరమైన విద్యుత్ లైన్లు వేసేందుకు నిధులు చెల్లించామని, స్థానిక అధికారులు దగ్గరుండి సరిగ్గా పని చేయించుకోవాలని అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 6వ డివిజన్ లో ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వానలు రాకముందే పూర్తి చేయాలని, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రాధాన్యతగా చేపట్టాలని అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ అన్ని డివిజన్ లలో అమలు చేయాలని, వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పేదలు నివసించే ప్రాంతాల్లో అధిక శ్రద్దతో ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. నగరంలో పెండింగ్ అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వర్షాకాలం ముగిసిన తర్వాత వాటిని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనం పెంచడం బాధ్యతగా చేయాలని, ఖాళీ స్థలంలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త పేరుకొని పోకుండా చూడాలని, ప్రైవేట్ ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, గ్రౌండ్ లెవెలింగ్ వంటి పనులు చేపట్టాలని భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. లినగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూలి డివిజన్ లో అంతర్గత రోడ్లు, డ్రైయిన్





నాణ్యతతో నిర్మించుకోవాలని అన్నారు. మన ఇంటి ముందు చెత్త వేయవద్దని, కార్పోరేషన్ అధికారులకు సహకరించాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలు తమ వంతు బాధ్యత నెరవేర్చాలని అన్నారు. లినగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి 580 మీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులకు 50 లక్షల రూపాయలతో నేడు శంకుస్థాపన చేశామని అన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రోడ్డు విస్తరణ పనులు, పేయింటింగ్ పనులు, పారిశుధ్య నిర్వహణ కోసం నూతన వాహనాలను కొనుగోలు చేశామని అన్నారు. నగరంలో ప్రజలకు ప్రాథమిక వసతుల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి.రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం. ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వర్షాకాలంలో గొడుగులు పంపిణీ చేయడం అభినందనీయం..

**ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 /వైరా (అక్షరంన్యూస్)**



వర్షాకాలంలో వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేసి వారికి ఆసరాగా ఉండటం ఎంతో అభినందనీయమని లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. బుధవారం వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో వైరాలో వీధి వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాటిని ఆయన చేతుల మీదుగా వ్యాపారులకు అందించారు. అనంతరం డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టారని, వర్షాకాలం నేపథ్యంలో వీధి వ్యాపారులు అనేక అవస్తులు పడుతుంటారని, దీనిని దృష్టిలో ఉంచుకొని వారికి గొడుగులను అందించడం సంతోషకరమన్నారు. గ్రేట్ విజన్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సేవల ద్వారానే గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జివిస్టి కోఆర్డినేటర్ డాక్టరు ఉంద్రు శ్యాంబాబు, ట్రెజరర్ ఉయ్యూరు రామకృష్ణ, వీదీ వ్యాపారులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థల విధ్వంసంను అడ్డుకోవాలి

**రైతు, కూలీల హక్కులు తిరస్కరణ నియంతృత్వం ..**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా:- దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థల విధ్వంసం ను అడ్డుకోవాలి అని, రైతు, కూలీల హక్కుల తిరస్కరణ కూడా నియంతృత్వమే అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం గోల్లెన్ పాడ్ గ్రామం లో రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ విధించి ఏబై సంవత్సరాల సందర్భంగా ప్రజాస్వామ్య వ్యవస్థ కు ఎదురవుతున్న సవాల్ పై జరిగిన సదస్సులో రాంబాబు మాట్లాడుతూ దేశంలో మెజారిటీ ప్రజల హక్కులను తిరస్కరించడం నియంతృత్వం అన్నారు, ప్రజలకు సరైన ఆహారం, విద్య, వైద్యం అందించకపోడం కనీసం పార్లమెంటు లో వ్యవసాయ రంగం, ఉపాధి, విద్య, వైద్యం పై విస్తృతమైన చర్చ జరపకుండా దాటవేత వైఖరి కూడా అప్రజాస్వామిక చర్య గా పరిగణించాలి అన్నారు, సాంకేతిక కారణాల వల్ల డబ్బు జమ కానీ రైతులకు రైతు భరోసా అందించాలని కోరారు, రబీ సీజన్లో ధాన్యం బోనస్ ఖమ్మం జిల్లా లో 63 కోట్ల రూపాయలు పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి వెంపటి రాజా, అమరనేని వెంకటేశ్వరరావు, నల్లమోతు రాజా బాబు, కోణిదెన ధర్మారావు, అమరనేని సాంబశివరావు, చంద్ర వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## భర్త అత్తమామల వేధింపులు భరించలేక గడ్డి మందు తాగి మహిళ ఆత్మహత్య

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి ప్రగతి నగర్ కు చెందిన రేగుల బాలయ్య తన పెద్ద కూతురు పెసరు అనూష భర్త అత్తమామల వేధింపులు భరించలేక ఈనెల 23న రాత్రి గడ్డి మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించింది అని ఎన్ టి పి సి ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం అనూషకు 8 సంవత్సరాల క్రితం వింజంపల్లి గ్రామం కోహెడ మండలానికి చెందిన పెసరు రమేష్ కి ఇచ్చి వివాహం చేయగా వారికి ఒక కూతురు అన్విశ్రీ ఐదు సంవత్సరాలు సంతానం కలదు గత కొన్ని రోజులుగా అనూష భర్త మరొక అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని తన తల్లి కనకవ్వ తండ్రి మల్లేషములతో కలిసి అనూషను అదనంగా రెండు లక్షల కట్నం తేమని వేధించి ఇంట్లో నుంచి వెళ్లగొట్టగా ఆమె తన తల్లి గారి ఇంటికి వచ్చి ఇక్కడే ఉంటున్నది. భర్త అత్తమామల వేధింపుల కారణంగా జీవితంపై విరక్తితో 23. 06.25 రోజున రాత్రి సమయంలో గడ్డి మందు తాగగా, ఆమెను గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లినారు. అక్కడ చికిత్స పొందుతూ ఈరోజు సాయంత్రం 04:37 కి చనిపోయినది. మృతురాలి తండ్రి బాలయ్య ఫిర్యాదు మేరకు ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ భర్త అత్తమామల పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో విధుల్లో ఉన్న మహిళా సిబ్బంది ఫోటోలు తీస్తున్న కాంట్రాక్టు సూపర్ వైజర్ పై చర్యలు తీసుకోవాలి.

**మగ సూపర్ వైజర్ స్థానం లో మహిళా సూపర్ వైజర్ ను ఏర్పాటు చేయాలి.**

ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ డిమాండ్.జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్గోదావరిఖని ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో పని చేస్తున్న మహిళా సిబ్బంది విధుల్లో ఉన్న సమయంలో కాంట్రాక్టు సూపర్ వైజర్ పోటోలు తీస్తూ వారిని మానసికంగా వేదింపులకు గురిచేస్తూ వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నందున అతనిపై తగు చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ జిల్లా వైద్యాధికారులను, జిల్లా కలెక్టర్ ను ఒక ప్రకటన లో కోరారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో దాదాపు 200 మంది నర్సులు విధులు నిర్వహిస్తున్నారని, కాంట్రాక్టు సూపర్ వైజర్ విధుల్లో ఉన్న వారి ఫోటోలు తీయడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. మెడికల్ కాలేజీ వైద్యాధికారులు ఇంత జరుగుతున్నా దురాగతాలకు పాల్పడుతున్న సూపర్ వైజర్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన మెడికల్ కాలేజీ వైద్యాధికారులను ప్రశ్నించారు. వెంటనే సూపర్ వైజర్ ను తొలగించి అక్కడ మహిళా సూపర్ వైజర్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలి....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్ వరదయ్య నగర్ లో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల**

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 (అక్షరంన్యూస్)**





పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్ వరదయ్య నగర్ లో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి వానలు రాక ముందే కార్పోరేషన్ అధికారులు ప్రత్యేక చొరవతో కాల్వలో మురుగు నీరు నిల్వ ఉండకుండా, ఎక్కడా చెత్త పేరుకొని పోకుండా, దుర్గంధం రాకుండా 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకుని గత 20 రోజులుగా ప్రతి డివిజన్ లో ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను రోజూ సేకరిస్తున్నట్లు, రోడ్లు, డ్రైయిన్ లలో చెత్త వేయవద్దని అన్నారు. పరిశుభ్రమైన ఖమ్మం తయారు చేసేందుకు కార్పొరేషన్ చేసే కృషికి ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు. మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు, మన పిల్లలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో లినగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ,లి 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి డివిజన్ లో ఉన్న డ్రైయిన్లను శుభ్రం చేయడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. లినగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి 11వ డివిజన్ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టామని, రోడ్లను, డ్రైయిన్ లను శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. 20 రోజుల క్రితం వర్షాకాలంలో పారిశుద్ధ్య నిర్వహణకు వంద రోజుల స్పెషల్ డ్రైవ్ చేపట్టామని అన్నారు. అంతకుముందు మంత్రివర్యులు వరదయ్య నగర్ లో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి. రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు ప్రోటోకాల్ తెలుసా బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర

**ఓదెల/ పెద్దపల్లి జూన్ 24 (అక్షరం న్యూస్)**

మానేరు నదిపై బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్సీని మర్చిపోవడం సోషనీయమని ఎమ్మెల్సీ అంటే 13 జిల్లాలకు సంబంధించిన వ్యక్తి అని ఈ ఎమ్మెల్యేకు ప్రోటోకాల్ తెలుసా అని విమర్శించారు ప్రోటోకాల్ పాటించకపోతే శిలాఫలకాలు పగల కొట్టిన చరిత్ర మీది మా బిజెపి పార్టీకి అలాంటి చరిత్ర లేదు మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే చీకటి ఒప్పందాలకు చేసుకున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి విమర్శించారు ఈ సందర్భంగా కొలనూరు గ్రామంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ రమణారావు కు ప్రోటోకాల్ తెలుసా అని అన్నారు బ్రిడ్జి నిర్మాణం పనుల శంకుస్థాపనకు ప్రోటోకాల్ పాటించకపోవడం సోషనీయమని ఎమ్మెల్సీలను విస్మరించడం తగదని అన్నారు గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం దొందు దొందేనని ప్రజలను ప్రజా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నారని తరతరాలుగా ఉన్న చెరువులలో మట్టి తీసుకువెళ్లేందుకు తాజా మాజీ ఎమ్మెల్యేలు చీకటి ఒప్పందం చేసుకున్నారని ఇంత విధ్వంసం తరుగుతున్న మాజీ ఎమ్మెల్యే నోరు మెదపకపోవడం దేనికి సాంకేతమని అన్నారు ఈ మట్టి కేవలం ఎలమా దొరలకి మాత్రమే దారపోస్తున్నారని అన్నారు అదేవిధంగా ప్రస్తుతం ఎల్లో ప్రభుత్వం కొనసాగుతుందని తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన వ్యక్తులే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో చెరువులలో విపరీతంగా మట్టి దందా కొనసాగుతుందని. స్థానిక ప్రభుత్వాధికారులు మొత్తం ఎమ్మెల్యే చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఎమ్మెల్యే ఏది చెప్తే అదే చేస్తున్నారని అన్నారు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల ఎక్కడ పోయాయని కళ్యాణ లక్ష్మి. పతకం లో తులం బంగారం ఎక్కడ పోయిందని ఆడవాళ్లకు ఫ్రీ బస్సు వల్ల రాష్ట్రంలో అనేక కుటుంబాలు విడిపోతున్నాయని చిన్న సమస్యకే కేవలం ఆధార్ కార్డు పట్టుకొని. వెళుతున్న భార్యల కోసం భర్తలు అప్పుచేసి బస్సు చార్జీలు పెట్టుకొని వెతుకులాడే పరిస్థితి ఏర్పడిందని దీనివల్ల అనేక సంసారాలకు ఇబ్బంది కలిగే అవకాశం కలిగించిన ప్రభుత్వమని విమర్శించారు అదేవిధంగా గ్రామాలలో విపరీతంగా మట్టి దాదా మరియు ఎమ్మెల్యే కనుసనల్లో నడుస్తుందని దీన్ని వ్యతిరేకిస్తే కేసులు పెడతారా గతంలో మీరు చేస్తే తప్పులేదు కానీ ఇప్పుడు వీళ్ళు వ్యతిరేకిస్తే తప్ప ఎక్కడ ఖాళీ భూములు కనబడితే అక్కడ మీ కార్యకర్తలు మీ నాయకులు ఆక్రమించుకుంటున్నారని అధికారం రాగానే ఒక్కొక్క నాయకుడి ఆస్తులు పెరిగిపోతున్నాయని ఇవన్నీ ఎక్కడినుండి వస్తున్నాయని అన్నారు పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు రావాలంటే కమిషన్లు ఇవందే వచ్చే పరిస్థితి లేదని ఇందిరమ్మ ఇల్లు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారని విమర్శించారు పేద ప్రజల కోసం బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సొమ్మేనని అన్నారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం కూడా సగం డబ్బులు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ఈ సంగతి విస్మరించి రాష్ట్ర ప్రభుత్వం మేమేదో చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం సోషనీయమని అన్నారు గతంలో ఈ ఎమ్మెల్యే అధికారంలోకి రాకముందు మాట్లాడిన మాటలు దేవాలయ భూములను నేను అధికారంలోకి వచ్చిన తర్వాత స్వాధీనం చేసుకోకపోతే నా నాలుక కోసుకుంటానన్న ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు అని గుర్తు చేశారు మరి ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదని దీని వెనుక ఆంతర్యం ఏముంటుందని ప్రజలు ఆలోచన చేయాలని తెలిపారు ఈ నేపథ్యంలో వీరిద్దరూ తోడు దొంగలేనని ప్రజలకు అర్థమైందని రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని జ్యోతిష్యం చెప్పారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరు పృథ్వీరాజ్ జిల్లా ఉపాధ్యక్షురాలు నిర్మల దేవి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు



శ్రీనివాస్ సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు నాగరాజు పిరియడ్ మాజీ మండల అధ్యక్షుడు నారాయణస్వామి సుల్తానాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సంతోష్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి మహేందర్ మాజీ సర్పంచ్ కైరు మున్నీసా డాక్టర్ తాజ్ పుల్ల సదయ్య అనిల్ రావు దాత రాకేష్ బిక్షపతి కొంగరి అనిల్ సత్యారెడ్డి శంకర్ తోపాటు మూర్చ నాయకులు బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# సింగరేణిలో14 మందికి కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**బెల్లంపల్లి,జూన్ 25( అక్షరం న్యూస్)**
మందమర్రిలో 14 మంది డిపెండెంట్లకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సింగరేణి భవిష్యత్తు కోసం కృషి చేస్తాననీ,కొత్త గనులతో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కృషిచేస్తానన్నారు.బొగ్గగని కార్మికులంటే మా తండ్రి కాకా వెంకటస్వామి కి అమితమైన ప్రేమ ఉండేది. ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా ఉన్న సమయంలో, నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థ మూసివేయకుండా అప్పటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు గతో చర్చించి, ఎన్టీపీసీ నుంచి రూ.400 కోట్లు రుణం ఇప్పించి సంస్థను ఆదుకురన్నారు. లక్షలాది కార్మిక కుటుంబాలకు బాసటగా నిలిచారనీ అన్నారు"ఈరోజు సింగరేణి సంస్థ లాభాల బాటలోకి రావడానికి, కార్మికుల క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం ప్రధాన కారణం. తెలంగాణలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు."గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, సంస్థ అభివృద్ధికి తగిన ప్రయత్నం జరగలేదు. కేవలం నిధుల వాడకానికే పరిమితమైంది. ఇకపై కొత్త గనులు, కొత్త ఉద్యోగ అవకాశాలు తీసుకురావడంపై దృష్టి పెడతమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే టెండర్లలో సింగరేణి సంస్థ నేరుగా పాల్గొనగలిగే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న కుటుంబాలు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగావకాశం వారి జీవితాలకు మేలు చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జీఎం శ్రీ దేవేందర్ , ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొన్నారు.

# నాటి ఎమర్జెన్సీని తలపిస్తున్న నేటి బిజెపి ప్రభుత్వ విధానం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీసులో ఎమర్జెన్సీ విధించి నేటికీ 50 సంవత్సరాల అయిన సందర్భంగా నాటి ఎమర్జెన్సీ నేటి ప్రభుత్వ విధానం పై సదస్సు పులి కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి కాంగ్రెస్ ఇందిరాగాంధీ ప్రభుత్వం 1975 జూన్ 25 న అర్ధరాత్రి ఎమర్జెన్సీ ప్రకటించి లక్షలాది మంది ప్రజాస్వామిక వాదులను అరెస్టులు చేసి జైళ్లలో పెట్టి వికృత శ్రేష్టలకు వడిగట్టిందని స్వేచ్ఛాయుత భారతంలో ప్రశ్నించే తత్వం లేకుండా సైనిక పరిపాలన కొనసాగించిందని నేటి బిజెపి ప్రభుత్వం ఎమర్జెన్సీ ప్రకటించకుండానే నాటి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని ఎమర్జెన్సీ ని గుర్తు చేసే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని స్వతంత్ర సంస్థలైన సిబిఐ ఈడి ఎన్నికల కమిషన్ న్యాయవ్యవస్థలను తమ ప్రభుత్వానికి అనుకూలంగా వాడుకుంటూ అనేకమంది ప్రజాస్వామ్యక వాదులను ప్రశ్నించే వాళ్లను దేశద్రోహం కేసులు నమోదు చేసి జైళ్లలో పెడుతుందని స్టాన్ స్వామి ప్రొఫెసర్ సాయిబాబా వరవరరావు తదితరులు జైళ్లలో పెట్టి ఎటువంటి విచారణ లేకుండా చేసిందని 80 సంవత్సరాల వయసులో స్టాన్ స్వామి జైల్లోనే శ్వాస విడిచారని సాయిబాబా చివరి దశలో నిర్దోషిగా విడుదలై చనిపోయారని అన్నారు. పత్రికలను ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా స్వేచ్ఛను అడ్డుకుంటుందని బ్యాంకులను నిర్వీర్యం చేస్తుందని జాతీయ సంపదను ప్రైవేటు రంగానికి తమ అనుకూల



పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని ప్రజల మధ్య కుల మతాల పేరుతో చిచ్చు పెట్టి పరిపాలన కొనసాగిస్తుందని దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిందని అన్నారు. కగార్ పేరుతో దేశ ప్రజల పైనే సైనిక చర్య కొనసాగిస్తుందని మహల్గాం దేశద్రోహులను ఇప్పటివరకు పట్టుకోలేదని అన్నారు. ఈ సదస్సులో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు కళ్యాణపు కృష్ణయ్య సేలం పకీరమ్మ రాజబోయిన సైదులు షేక్ మస్తాన్ సత్తెనపల్లి నరేష్ చల్లా నాగేశ్వరరావు పారసాని వెంకటయ్య మేడి బిక్షం గండమాల ఆనందరావు కర్లకంత శ్రీనివాసరావు అనుముల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం -ప్రజా ప్రభుత్వం ఇది

## ఇందిరమ్మ రాజ్యం అని, ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చేసింది..

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 /తల్లాడ ( అక్షరంన్యూస్)**
రాజీవ్ గాంధీ విగ్రహం ఎదుట జరిగిన రైతు భరోసా సభను ఉద్దేశించి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా.సుధాకర్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా జమ చేసిందనిరైతు భరోసా ద్వారా అందుతున్న నిధులను రైతులు తమ పంటల పెట్టుబడుల కోసం వినియోగించుకొని, మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు.ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినప్పటికీ, ఇవన్నీ కనిపించక, విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు మా ప్రభుత్వ రైతు సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి, దురుద్దేశంతో చేసే విమర్శలను మానుకొని, రైతులకు మేలు చేసే ఆలోచనలతో ముందుకు రావాలని హితవు పలికారు.రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని, ఇంతటి మహోన్నతమైన కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాన్స్కో డైరెక్టర్ గా మండేలగూడెం గ్రామ వాసి నియామకం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 25:**
టీజీ ట్రాన్స్కో డైరెక్టర్(గ్రిడ్ అండ్ ట్రాన్స్మిషన్ మేనేజ్మెంట్)గా జనగామ జిల్లా రఘునాదపల్లి మండలం మండేలగూడెంకు చెందిన గాదె సంపత్ కుమార్ ను నియమిస్తు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ నవీన్ వి పెట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. మండేలగూడెం గ్రామానికి చెందిన గాదె వెంకటయ్య-వెంకటలక్ష్మి దంపతుల కుమారుడు గాదె సంపత్ కుమార్ విద్యుత్తు శాఖలో అంచెలంచెలుగా ఎన్నో ఉన్నతమైన ఉద్యోగాలను అలంకరించి విధి నిర్వహణలో ప్రజల మన్ననలు పొందుతూ ఉద్యోగానికే వన్నె తెచ్చారు. గతంలో వరంగల్, కరీంనగర్ జోన్ చీఫ్ ఇంజనీయర్ గా హైదరాబాద్ లో ని విద్యుత్తు సౌద ట్రాన్స్కో డైరెక్టర్ గా విదులు నిర్వర్తించి ఎనిమిది నెలల క్రితమే ఉద్యోగ విరమణ చేసిన సం పత్ కుమార్ సేవలను గుర్తించిన ప్రభుత్వం ట్రాన్స్కో డైరెకర్ గా నియమించింది. మండేలగూడెంలో విద్యుత్తు సబ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు గ్రామంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టేటట్లు కృషి చేశారు. రాష్ట్ర ట్రాన్స్ కొ డైరెక్టర్ గా నియామకమైన సంపత్ కుమార్ కు ఐఎన్ఐయుసీ విద్యుత్తు ఉద్యోగుల సంఘం రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్, టి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మల్లేష్, మాజీ సర్పంచ్ ఉమా ఉత్తపు సత్యనారాయణ, గాదె ప్రకాష్, సుదర్శన్, వెంకటేశ్వర్లు, సిద్దేశ్వరులు అభినందనలు తెలిపారు

# వేసవిలో ఫుడ్ పాయిజనింగ్ ఎందుకు జరుగుతుంది.. కారణం ఏమిటో తెలుసా..

వేసవి కాలంలో తరచుగా ప్రజలు ఫుడ్ పాయిజనింగ్‌కు గురవుతారు. అయితే, ఇలా ఎందుకు జరుగుతుంది? వేసవి కాలంలో ఫుడ్ పాయిజనింగ్ కేసులు ఎందుకు పెరుగుతాయి? దానిని నివారించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఫుడ్ పాయిజనింగ్ సమస్య చాలా సాధారణం. అయితే, వేసవి కాలంలో కొన్నిసార్లు ఫుడ్ పాయిజనింగ్ తీవ్రమైన సమస్యగా మారుతుంది. ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి వస్తుంది. నిజానికి, వేసవి కాలంలో ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ ఆహారం, నీటిలో హానికరమైన బ్యాక్టీరియా, సూక్ష్మక్రిములు ఏర్పడతాయి. అలాంటి ఫుడ్‌ను మనం తీసుకోవడం వల్ల వేసవిలో ఫుడ్ పాయిజనింగ్ కేసులు ఎక్కువ అవుతాయి. ఫుడ్ పాయిజనింగ్ జరిగినప్పుడు ప్రజలు తరచుగా కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి అవాంతర సమస్యలను ఎదుర్కొంటారు. ఈ లక్షణాలు సాధారణంగా కలుషితమైన ఆహారాన్ని తినడం వల్ల జరుగుతుంది. ఇది ఏ వయసు వారినైన ప్రభావితం చేసే సమస్య. దీని తీవ్రత కూడా ఆ వ్యక్తి రోగనిరోధక శక్తిపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది.వేసవిలో ఉష్ణోగ్రత పెరుగుదల కారణంగా, ఆహారంలో ఉండే బ్యాక్టీరియా చాలా వేగంగా పెరుగుతుంది. చల్లని ఉష్ణోగ్రతలలో క్రియారహితంగా ఉండే బాక్టీరియా వేడికి గురైనప్పుడు చురుకుగా మారుతుంది. వాటి సంఖ్య వేగంగా పెరుగుతుంది. దీనివల్ల ఆహారం త్వరగా చెడిపోతుంది. అందుకే వేసవిలో కొద్దిసేపు బయట ఉంచిన తాజా ఆహారం కూడా త్వరగా కలుషితమై ఫుడ్ పాయిజనింగ్‌కు దారితీస్తుంది. చాలా సార్లు తాజా ఆహారం తిన్న తర్వాత కూడా ఫుడ్ పాయిజనింగ్ జరుగుతుంది. దీనికి అతి పెద్ద కారణం ఏమిటంటే, వేసవిలో కడుపులో బ్యాక్టీరియా పెరగడానికి అనుకూలమైన పరిస్థితులు ఉంటాయి. అందుకే వేసవి రోజుల్లో సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలని, అతిగా తినకుండా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తారు.

ఆహార విషం లక్షణాలు.. ఆహారం తిన్న కొన్ని గంటల తర్వాత ఫుడ్ పాయిజనింగ్ లక్షణాలు కనిపిస్తాయి. అత్యంత సాధారణ లక్షణాలు వికారం, వాంతులు, విరోచనాలు. దీనితో పాటు తీవ్రమైన కడుపు నొప్పి, తిమ్మిరి, తేలికపాటి జ్వరం, బలహీనత, తలనొప్పి కూడా వస్తుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..నిపుణుల అభిప్రాయం ప్రకారం, వేసవి రోజుల్లో తాజా ఆహారాన్ని తినండి.

మిగిలిపోయిన ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రత వద్ద రిఫ్రిజిరేటర్‌లో ఉంచండి

ఏ ఆహారాన్ని తెరిచి ఉంచవద్దు.. ఏదైనా ఆహారం కొంచెం చెడిపోయిన వాసన వస్తుందని మీకు అనిపించినా దానిని తినవద్దు

ఎల్లప్పుడూ తేలికైన ఆహారం తినండి.. అతిగా తినడం మానుకోండి

రోజంతా కనీసం 2.5 – 3 లీటర్ల నీరు తాగాలి.. ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని చాలా తక్కువ పరిమాణంలో తీసుకోండి

సమతుల్య ఆహారం తీసుకోండి.



# కాకరకాయను వీటితో కలిపి తింటే విషపూరితంగా మారుతుంది..



కాకరకాయతో తినకూడని ఆహారాలు: కాకరకాయలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కానీ, ఇది చేదుగా ఉండటం వల్ల కేవలం తక్కువ మంది మాత్రమే వీటిని తీనడానికి ఇష్టపడతారు. కాకరకాయను రోజూ తింటే అనేక వ్యాధులు దూరం అవుతాయి. మధుమేహ రోగులకు కాకరకాయ ఒక దివ్యౌషధం లాంటిది. దీన్ని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ స్థాయి నియంత్రణలో ఉంటుంది. కాకరకాయ తినడం వల్ల మలబద్ధకం, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలు కూడా రావు. కానీ, కొన్నిసార్లు కాకరకాయతో కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల కూడా మన ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..పెరుగు.. కాకరకాయ తిన్న తర్వాత పొరపాటున కూడా పెరుగు, మజ్జిగ తీసుకోకూడదు. ఎందుకంటే పెరుగు, మజ్జిగలో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది కాకరకాయ పోషకాలతో కలిపితే చర్మంపై దద్దుర్లు, దురదకు కారణమవుతుంది.పాలు.. కాకరకాయ, పాలు ఎప్పుడూ కలిపి తినకూడదు. కాకరకాయలో ఉండే సమ్మేళనాలు పాలలో ఉండే ప్రోటీన్లతో చర్య జరపగలవు. రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల మలబద్ధకం, నొప్పి, కడుపులో మంట వంటి సమస్యలు వస్తాయి.మామిడి..మామిడికాయను ఎప్పుడూ కాకరకాయతో కలిపి తినకూడదు. ఇది మన ఆరోగ్యానికి చాలా హానికరం అని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల వాంతులు, కడుపులో చికాకు, గ్యాస్ సమస్యలు కూడా వస్తాయి.లేడీఫింగర్...కాకరకాయ, లేడీఫింగర్ రెండూ జీర్ణం కావడానికి సమయం పడుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు ఈ రెండు వస్తువులను కలిపి తింటే అది మీ కడుపుని ఇబ్బంది పెడుతుంది. దీని కారణంగా మీరు మలబద్ధకం, కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలను ఎదుర్కోవచ్చు.

# ఆస్తమాకు కారణాలు ఏమిటి.. ఈ లక్షణాలను తేలికగా తీసుకోకండి..

ఉబ్బసం ఒక తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధి. దాని గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే 6వ తేదిన అంటే ఈ రోజు ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని జరుపుకుంటారు. అయితే, అసలు ఆస్తమాకు కారణాలు ఏమిటి? వీటి లక్షణాలు ఎలా ఉంటాయి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఉబ్బసం అనేది వాయుమార్గాల వాపు. సంకుచితం వల్ల కలిగే దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి. ఈ వ్యాధి కారణంగా శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. ఈ వ్యాధి గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే నెల మొదటి మంగళవారం ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఈ దినోత్సవాన్ని మే 6న జరుపుకుంటున్నారు. అయితే, అసలు ఆస్తమా కారణాలు ఏమిటి? ఈ వ్యాధి లక్షణాలు ఏంటి అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఆస్తమాకు కారణాలు ఏమిటి?

1) అలెర్జీలు

కొంతమందికి ఇతరులకన్నా అలెర్జీలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దుమ్ము కణాలు, పెంపుడు జంతువుల వెంట్రుకలు, బూజు వంటి అలెర్జీ కారకాలు ఆస్తమాను ప్రేరేపిస్తాయి.

2) కుటుంబం నుండి

మీ తల్లిదండ్రుల్లో ఒకరికి ఆస్తమా ఉంటే మూడు నుండి ఆరు రెట్లు ఎక్కువగా మీకు ఆస్తమా వచ్చే అవకాశం ఉంది.

3) ధూమపానం

సిగరెట్ పొగ వాయుమార్గాలను చికాకుపెడుతుంది. ధూమపానం చేసేవారికి ఆస్తమా వచ్చే ప్రమాదం



ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా, గర్భధారణ సమయంలో ధూమపానం చేసిన తల్లులు కూడా ఆస్తమాతో బాధపడే అవకాశం ఉంది.

4) వైరల్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్

వైరల్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఉన్న కొంతమంది పిల్లలు పెద్దయ్యాక ఉబ్బసంతో బాధపడే అవకాశం ఉంది.

# హస్తకళలపై సావనీర్ డిజైన్ పోటీలు

- లేపాక్షి చైర్మన్ డా. పి.హరిప్రసాద్.



విజయవాడ,జూన్25(అక్షరం న్యూస్)

చేనేత హస్త కళాకారులు, కార్మికులు, డిజైన్స్, చేతిపనుల పట్ల మక్కువ కలిగి సృజనాత్మక అభిరుచి కలిగిన ఔత్సహికుల నుండి హస్తకళల పై సావనీర్ డిజైన్ పోటీలలో పాల్గొనేందుకు దరకాస్తులు కోరుతూ అవకాశం కల్పిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సాంప్రదాయ హ్యాండీక్రాఫ్టలు, హ్యాండ్లూమ్స్‌లలో కొత్త సావనీర్ డిజైన్లను సృష్టించేందుకు జాతీయ డిజైన్ సంస్థ రాష్ట్ర స్థాయి డిజైన్ పోటీలను నిర్వహించన్నట్లు ఆయన తెలిపారు. 8 సంవత్సరాల వయస్సు పైబడి రాష్ట్రానికి చెందిన కళాకారులు, వీవర్స్, డిజైనర్లు, విద్యార్థులు ప్రజలు పోటీలలో పాల్గొన వచ్చునని తెలిపారు. హస్తకళలపై సామర్థ్యాన్ని పెంచడం, సాంప్రదాయ కళాకృతులు, ఆధునిక డిజైన్లను కలిపిన కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. హ్యాండీక్రాఫ్ట్సకు సంబంధించి ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన కొండపల్లి బొమ్మలు, అనకాపల్లి జిల్లాకు చెందిన ఎటికొప్పాక బొమ్మలు, తిరుపతి జిల్లాకు చెందిన చెక్కతో చెక్కవేతనం, కృష్ణా జిల్లాకు చెందిన కళంకారి బ్లాక్ ప్రింట్స్, శ్రీసత్య సాయిజిల్లాకు చెందిన చర్మపప్పేట్రీ అంశాలపై ధర్మవరం సిల్క్స్, ఉప్పాడ సిల్క్స్, వైస్ట్ కోట్స్, మంగళగిరి, బందర్, రాజమహేంద్రవరం, కృష్ణ, తూర్పు గోదావరి జిల్లాల హ్యాండ్లూమ్స్‌లపై పోటీలను నిర్వమిస్తున్నట్లు తెలిపారు. హ్యాండీక్రాఫ్ట్స ఆంధప్రదేశ్ సావ్‌నీర్‌లలో న్యూమాటిక్, ఆటోమేషన్, కొత్త డిజైన్లను హ్యాండ్లూమ్స్‌లో పాల్స్, స్కార్ఫ్స్, టైస్, వైస్ట్ కోట్స్ వంటి ఉపయుక్త వస్తువులను పరిచడం చేయాలన్నదే పోటీల ప్రధాన ఉద్దేశమన్నారు. ÷రిళిటీలలో వివిధ విభాగాలకు చెందిన ముగ్గురు ఉత్తమ విజేతలకు నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, హ్యాండీక్రాఫ్ట్స, హ్యాండ్లూమ్స్‌లలో ఒక్కొక్క విభాగంలో ఐదుగురు మొత్తంగా పదిమందికి మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 15 వేల రూపాయలు, మూడవ బహుమతిగా 10 వేల రూపాయలను పారితోషకంగా అందించడం జరుగుతుందన్నారు. జూలై 16వ తేదీ లోగా కొత్తగా సృష్టించిన సావనీర్ సమూనాలను రాష్ట్రంలోని సమీప లేపాక్షి, ఆప్కో షోరూమ్‌లలో సమర్పించాలన్నారు. పోటీల పక్రియను లేపాక్షి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం విశ్వ పర్యవేక్షిస్తారన్నారు.

# ఇరాన్ న్యూక్లియర్ వ్యవస్థను దెబ్బతీసాం

- కావాలనే కొందరు దీనిని తక్కువ చేసే యత్నం
- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడి

వాషింగ్టన్,జూన్25(అక్షరం న్యూస్)



ఇరాన్‌పై జరిగిన అమెరికా వైమానిక దాడులు ఆ దేశ న్యూక్లియర్ సౌకర్యాలను పూర్తిగా ధ్వంసం చేశాయని డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారు. కానీ పలు మీడియా నివేదికల నేపథ్యంలో ఇరాన్.. న్యూక్లియర్ కార్యక్రమాన్ని కొన్ని నెలలు మాత్రమే వాయిదా వేశాయని చెబుతున్నాయి. ఈ నివేదికలను ట్రంప్ నకిలీ వార్తలని తోసిపుచ్చారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఎ÷-లాట్‌ఫామ్‌లో ఒక పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు. ఈ వార్తలు ప్రచురించే సీఎన్ఎన్, న్యూయార్క్ టైమ్స్‌లు కలిసి ఈ చారిత్రక విజయవంతమైన సైనిక దాడిని చిన్నబుచ్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇరాన్‌లోని న్యూక్లియర్ సౌకర్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ మీడియా సంస్థలు ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాయని ట్రంప్ తెలిపారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా ఈ నివేదికలను పూర్తిగా తప్పు అని తిరస్కరించారు. ఈ నివేదికలు ట్రంప్‌ను అవమానించేందుకు చేసిన ప్రయత్నమని ఆమె అన్నారు. 14 లక్షల కిలోల బాంబులను ఖచ్చితంగా లక్ష్యంపై వేస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని అన్నారు. డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఆఎం) నివేదిక ప్రకారం, జూన్ 22న అమెరికా ఇరాన్‌లోని మూడు న్యూక్లియర్ కేంద్రాలైన ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై దాడులు జరిపింది. అయితే ఈ దాడుల్లో ఇరాన్ న్యూక్లియర్ ప్రధాన భాగాలను ధ్వంసం కాలేదని , కేవలం కొన్ని నెలల తర్వాత వాయిదా వేశారని ఈ నివేదిక చెబుతోంది. ఈ సౌకర్యాలకు నష్టం జరిగినప్పటికీ, ఇరాన్ న్యూక్లియర్ మౌలిక సౌకర్యాలు చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని తెలుస్తోంది.

ఈ షయంపై సమాచారం ఇచ్చిన ఇద్దరు వ్యక్తులు, గుర్తింపు వెల్లడించకుండా, ఈ దాడులు ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ సౌకర్యాలకు నష్టం కలిగించినప్పటికీ, వాటిని పూర్తిగా ధ్వంసం చేయలేకపోయాయని చెప్పారు. ఇరాన్‌లోని అత్యంత సుసంపన్నమైన యురేనియం కొన్ని స్థలాల నుంచి దాడులకు ముందే తరలించబడి సురక్షితంగా ఉందని, సెంట్రిఫ్యూజ్‌లు కూడా చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని వారు తెలిపారు. ఫోర్డోలోని లోతైన భూగర్భ యురేనియం శుద్ధి కర్మాగారం వద్ద ప్రవేశ ద్వారం కూలిపోయింది. మౌలిక సౌకర్యాలకు నష్టం జరిగింది. అయితే, భూగర్భంలోని ప్రధాన నిర్మాణాలు ధ్వంసం కాలేదని ఒక వ్యక్తి తెలిపారు. గతంలో జరిగిన అంచనాలు కూడా ఈ ఫలితాన్ని హెచ్చరించాయని ఆ వ్యక్తి చెప్పారు. ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడులు పూర్తి విజయవంతమయ్యాయని చెప్పినప్పటికీ, డిఐఏ నివేదిక వారి వాదనలను ఖండిస్తోంది. ఈ దాడులు ఇరాన్ న్యూక్లియర్ కార్యక్రమాన్ని గణనీయంగా దెబ్బతీసినప్పటికీ, దానిని పూర్తిగా నాశనం చేయలేకపోయాయని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇది అమెరికా, ఇజ్రాయెల్ నాయకుల వాదనలకు విరుద్ధంగా ఉంది. ఈ వివాదం ప్రస్తుతం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

# అప్రకటిత ఎమర్జెన్సీలో మన ప్రజాస్వామ్యం!

**హైదరాబాద్, జూన్25** (అక్షరం న్యూస్)



ఎమర్జెన్సీ చీకటి రోజులు పోయాయి. 50 ఏళ్ల క్రితం నాటి ఘటనలు తలచుకుంటూ నాటి ప్రధాని ఇందిరను దునుమాడుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ పెద్దగా తేడా కనిపించడం లేదు. ఎమర్జీన్సీలో లేము అన్నదే కనిపిస్తుంది తప్ప..ప్రజలు అప్రకటిత ఎమర్జెన్సీలో కాలం గడుపుతున్నారు. ప్రస్తుత పాలకుల్లో ఇది బాగా కనిపిస్తోంది. పార్లమెంటులో సమస్యలపై చర్చ ఉండదు. వారు తీసుకున్న నిర్ణయాలే అమలవుతాయి. ఇష్టానుసారం ఎన్‌కౌంటర్లతో నక్సల్స్‌ను తుదముట్టించే నిరంకుశ విధానం నడుస్తోంది. అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులు గళమెత్తకుండా చేస్తున్నారు. విమర్శలను తట్టుకునే స్థితిలో నేటి పాలకులు లేరు. విపక్షాలు కూడా అధికారమే పరమావధిగా ఎత్తులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇదో గేమ్. ధరలు తగ్గించాలని అడగవద్దు, ఉద్యోగాలు కావాలని రోడ్డెక్కవద్దు. చదువులు కావాలని కోరుకోవద్దు. మంచి ఆరోగ్యం కావాలని డిమాండ్ చేయవద్దు. జిఎస్టీ వాతలు తగ్గించాలని ఎలుగెత్తకూడదు. వారి దయా దాక్షిణ్యాల మేరకు బతకాల్సిన దుస్థితిలో భారత ప్రజాస్వామ్యం నడుస్తుందని గుర్తించాలి. పాలకులు మాత్రమే మంచి జీవితం గడుపుతున్నారు. విమానాల్లో తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం నేటికీ అర్థాకలి, నిరుద్యోగం తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎమర్జెన్సీని నిందిస్తూ మనం సాధించిన ప్రగతి ఏమిటో నేతలు చర్చించాలి. నేటికీ అధికార పక్షం, విపక్షం తమకు తోచిన విధంగా నిరంకుశ విధానాలే అవలంబిస్తున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రస్తుతం దేశంలో కొత్తగా చీకటి రోజులు తాండవిస్తున్నాయి. నేతలు తమ నిరంకుశ విధానాలతోనే నేటికీ రాజ్యమేలుతున్నారు. పేరుకే ప్రజాస్వామ్యంగా మనమంతా ఘనంగా చెప్పుకుంటున్నా.. స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవు. ప్రభుత్వాలను విమర్శించే అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వాలను విమర్శించే వేదిక లేకుండా పోయింది. పత్రికలు బాకాలుగా మారాయి. ప్రజా ఉద్యమాలను అణచివేయడంలో ఇందిరను మించి పోయారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ వల్ల కేవల రాజకీయ నాయకులే జైలుకు వెళ్లారు. ఇది తప్పే. ఎమర్జెన్సీ చీకటి రోజులను నిందించాల్సిందే. కేవలం తన పదవిని కాపాడు కునేందుకు ఇందిర ఎమర్జెన్సీ అస్త్రాన్ని ఉపయోగించింది. అయితే ఆనాడు మనమంతా గుర్తించని మరోకోణం కూడా ఒకటి ఉంది. ఎమర్జెన్సీలో వ్యవస్థలన్నీ పక్కాగా నడిచాయి. గ్రామస్థాయిలో కూడా ఆఫీసులు సమయానికి నడిచాయి. ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. లంచం పుచ్చుకోవాలంటేనే వణికిపోయారు. కల్తీల బెడద తొలగింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉన్నాయి. బ్లాక్ మార్కెటీర్ల భరతం పట్టారు. వేళకు బస్సులు, ట్రైన్‌లు నడిచాయి. ఇన్ని మంచి పనులు జరిగినా ఇవన్నీ ఎప్పుడూ ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ప్రచారకర్తలు రాజకీయ నాయకులే కనుక వీటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఈనాడు అలాంటి పరిస్థితి ఎందకు లేదో ప్రజలు చర్చించాలి. అందుకే ఆనాటి ఎమర్జెన్సీని తలదన్నేలా నేటి పాలకులు తమ విధానాలను కొనసాగిస్తున్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని విధించారు. తనను వ్యతిరేకించిన నేతలను జైళ్లల్లో తోసారు. అడగడానికి వీలు లేకుండా చేశారు. ఇదంతా కేవలం పదవిని కాపాడుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందిర తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమించి జనతా పార్టీకి అంకురార్పణ చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి మహామహులంతా ఒక్కటిగా చేరి జనతా పార్టీగా అధికారం చేపట్టారు. మంచి నిర్ణయాలు తీసుకున్నారు. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. ప్రధాని పదవికి పోటీపడిన వారంతా జనతాపార్టీని విచ్ఛిన్నం చేశారు.

ఇలా జనతా సమయంలోనూ, తరవాత ఎన్టీఆర్ హయాంలోనూ ఇలాగే జరిరగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి,దానిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నించినా, అదికూడా ఎక్కువ కాలం నిలవలేదు. మనదేశంలో ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ నేతలు బాగుపడ్డారే తప్ప ప్రజలు బాగుపడలేదని 78 స్వాతంత్ర్యం వల్ల తెలిసింది. కొన్ని కుటుంబాలే బాగుపడుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నూ ప్రజలు ఓడిపోతున్నారు. రాజకీయ నాయకులు గెలుస్తున్నారు. నిరంకుశం పైకి కనపించకుండా అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలదే పెత్తనంగా మారింది. మళ్లీమళ్లీ తామే గెలవాలన్న కుటిల వ్యూహంతో చేస్తున్న విన్యాసాలు, పథకాలు, ప్రయత్నాలు దేశాన్ని పురోగమించడానికి అడ్డుపడుతున్నాయి. భారతదేశం బ్రిటిష్ వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైందన్నది ముమ్మాటికీ నిజం. అంతకు ముందు అంటే బ్రిటిషర్ల కన్నా ముందు కూడా మొఘలులు, ఖల్జీలు, నిజాంలు ఇలా ఎందరో దేశాన్ని పాలించి భారత దేశాన్ని దోచుకున్నారు. బ్రిటిషర్లు కూడా దోచుకున్నారు. వీరంతా నిరంకుశంగానే దోచుకున్నారు. ఆ తరవాత స్వాతంత్రం ఉద్యమం జరిగి, దేశం ముక్కలుగా విభజించబడిన తరవాత దోపిడీ కొత్త రూపంలో ప్రవేశించింది. ఆనాడు రాజులు రాజ్యమేలితే ఇప్పుడు కుటుంబాలు రాజ్యమేలుతున్నాయి. నెహ్రూ వారసత్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ నేతలు నిత్యం స్మరిస్తూనే ఉంటారు. వందలాది ప్రతిపక్ష నేతలను, వేలమంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు ఎమర్జెన్సీ పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్ర తకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. ఎమర్జెన్సీ ప్రకటించి ఇవన్నీ చేసిన ఇందిరనే మళ్లీ ప్రజలు ఎన్నుకున్నారు. ఆమె తనయుడినే మళ్లీ ప్రధానిగా ఎన్నుకున్నారు. ఇప్పుడు ఆయన తనయుడు రాహుల్ ప్రధాని కావాలంటూ కోసం శపథం తీసుకున్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా చేస్తున్న పాలన కారణంగా ప్రజలు చైతన్యం కావడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల్లో ప్రజలు ఓడిపోతున్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో నిరంకుశ నేతలు రాజ్యమేలు తున్నారు. యాభై సంవత్సరాల క్రితం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించిన అత్యయిక స్థితి నేటి తరానికి చరిత్ర. దీనిగురించి తెలుసుకోవాల్సిందే. నేడు జరుగుతున్న పాలనా తీరును కూడా చర్చించాలి. నిజానికి ఆనాడు జనతా పార్టీ విజయం అత్యయిక స్థితికి ముగింపు పలికింది. ప్రజాస్వామ్య విలువలు గెలిచాయి. ఆ చీకటి కాలం నుంచి మనం నేర్చుకున్న పాఠాలను భారతదేశ ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఇది రాజకీయ నాయకుల వల్ల కాదని తేలిపోయింది. ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడ టానికి, పౌర స్వేచ్ఛను రక్షించడానికి, అధికార సమతౌల్యం ఉండేలా పటిష్ఠమైన వ్యవస్థ మనగలగడానికి ప్రజలు గట్టిగా నిలబడాలి. అప్పుడే మనమంతా స్వేచ్ఛగా బతకగలం. పాలకులు కూడా ఒళు దగ్గర పెట్టుకుని పాలన చేయగలరు. ఎమర్జీన్సీని వ్యతిరేకిస్తూనే, రాజకీయ నేతల అప్రకటిత ఎమెర్జెన్సీ కార్యక్రమాలను నిదీయాలి. అప్పుడే దేశానికి మంచిరోజులు వస్తాయని గుర్తించాలి.

# స్వతంత్ర భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం

**అప్పటి కాంగ్రెస్ అధికార దాహానికి నిదర్శనం**

**జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**



అమరావతి,జూన్25అక్షరం న్యూస్)

1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీ స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత చీకటి అధ్యాయాలలో ఒకటని.. ఇది కేవలం ఒక రాజకీయ సంఘటన కాదు.. ఇది రాజ్యాంగానికి ప్రత్యక్ష ద్రోహమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం.. అప్పటి కాంగ్రెస్ నాయకత్వం అధికార దాహానికి చిహ్నమని అన్నారు. పత్రికలను అణచివేశారని, ప్రతిపక్షాల గొంతు నొక్కివేశారని, ప్రాథమిక హక్కులను నిలిపివేశారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె.అద్వానీ, జార్జ్ ఫెర్నాండెజ్, మొరార్జీ దేశాయ్ వంటి గొప్ప నాయకులు అనేక మంది ప్రజాస్వామ్య రక్షణ కోసం నిలబడి జైలు పాలయ్యారని పవన్ కల్యాణ అన్నారు. ఈ రాజ్యాంగ ద్రోహానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నియంతృత్వానికి వ్యతిరేకంగా నిర్భయంగా నిలబడి మన ప్రజాస్వామ్య గౌరవాన్ని నిలబెట్టిన వారి త్యాగాలను గుర్తు చేసుకోవడానికి 'సంవిధాన్ హత్య దివస్'ను పాటిస్తామని అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా నిలబడిన నాయకుడు చేసిన త్యాగాలను, వారి గొంతులను అణచివేసిన లక్షలాది మంది వేదనను గుర్తుచేసుకుం దామన్నారు. నేటికీ, రాజకీయాల పేరుతో మన రాజ్యాంగాన్ని రాజీ చేసే ఏ ప్రయత్నానికైనా దూరంగా ఉండాలని పవన్ కల్యాణ్ అన్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని (ఎమ్జర్గ÷న్సీ) విధించారు. ఆమె తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళనలు రేకెత్తించింది. భారతదేశం వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైంది. రాజకీయ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలందరి జీవితాలలో అది చేదు సమయం. ప్రతిపక్ష నాయకులను అణచివేయ డమే లక్ష్యంగా ఇందిరాగాంధీ యంత్రాంగం పనిచేసింది. వందలాది ప్రతిపక్ష నేతలను, వేల మంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధిం చింది. పౌరహక్కులకు, ప్రా థమిక హక్కులకు పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియ జేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్రతకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. చెప్పినట్లు నడచుకునే న్యాయమూర్తులను, సీనియారిటీని కాదని ఎంచుకుంది. ఇవన్నీ మునుపెన్నడూ లేని నిరంకుశ చర్యలు. ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమించే ఒక ప్రమాదకర ధోరణికి ఇందిరాగాంధీ మార్గం వేశారని గుర్తు చేశారు.

## ఆ స్టార్ హీరోయిన్ బాత్రూమ్‌లో నా ఫొటో ఉండేది : సల్మాన్‌ఖాన్



బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో సల్మాన్ ఖాన్ నటించిన సినిమాలు వందకోట్ల మార్క్ ను దాటేశాయి. కాగా హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తున్నారు. ఇటీవలే మురగదాస్ తో కలిసి సికిందర్ అనే సినిమా చేశాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఊహించని విధంగా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. అలాగే కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటించింది. ఇప్పుడు సల్మాన్ తన సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. 50 వయసు దాటినా కూడా సల్మాన్ ఖాన్ పెళ్లి చేసుకోకుండా బ్యాచిలర్ గా ఉన్నాడు. అంతే కాదు ఈమధ్య సల్మాన్ ఖాన్ ను చంపేస్తామని ఓ గ్యాంగ్ బెదిరిస్తున్న విషయం తెలిసిందే.. ఇదిలా ఉంటే తాజాగా సల్మాన్ ఖాన్ కపిల్ శర్మ షోకు గెస్ట్ గా హాజరయ్యాడు. ఈ షోలో ఆయన ఆసక్తికర కామెంట్స్ చేశాడు. ఈ షోలో సల్మాన్ ఖాన్ ఫోటోలను ఫ్లక్సీల్లో, రోడ్డుపక్కన, సెలూన్ షాప్స్ లో ఎలా వాడుకుంటారో ఫోటోలు వేసి చూపించారు. ఈ ఫోటోలకు స్లామం పడిపడి నవ్వుకున్నాడు. అలాగే ఆయన మాట్లాడుతూ హీరోయిన్ కరీనా కపూర్ బాత్రూమ్‌లో కూడా నా పోస్టర్ ఉందని విన్నాను. నేను ఒకసారి వల్ల ఇంటికి కూడా వెళ్లి చూశా.. అప్పుడు ఆమె వయసు 8 ఏళ్ళు ఉంటాయి. ఆతర్వాత ఆమెకు 15 ఏళ్ళు వచ్చాకా నా పోస్టర్ తీసేసి రాహుల్ రాయ్ పోస్టర్ పెట్టుకుంది అని చెప్పుకొచ్చాడు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంచు విష్ణు






ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మంచు విష్ణు 12 జ్యోతిర్లింగాల దర్శన యాత్రను పూర్తి చేశారు. ఈ యాత్రలో భాగంగా 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని బుధవారం దర్శించుకున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు తన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు ఫ్యామిలీ ప్రెస్టీజియస్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు నటుడు మంచు విష్ణు. భక్తిరస చిత్రంగా రాబోతున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. మంచు విష్ణు గత కొంతకాలంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న జ్యోతిర్లింగాలను సందర్శిస్తూ వస్తున్నారు. ఈ యాత్రలో భాగంగా ఆయన కేదార్‌నాథ్, రామేశ్వరం, సోమనాథ్ వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించారు. ఇక 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడంతో ఆయన 12 జ్యోతిర్లింగాల యాత్ర పూర్తయింది. తాజాగా ఈ విషయాన్ని మంచు విష్ణు వెల్లడించారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో దర్శనం పూర్తవడంతో, పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలన్న తన కోరిక నెరవేరిందని విష్ణు ఆనందం వ్యక్తం చేశారు. "నా మనసు నిండిపోయింది. నా ఆత్మ ఆశీర్వదించబడినట్లు అనిపిస్తుంది. జీవితం ప్రస్తుతం సానుకూలత, కృతజ్ఞత మరియు శాంతితో నిండి ఉంది" అని ఆయన ట్వీట్ చేశారు. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'కన్నప్ప' చిత్రం తన హృదయానికి చాలా దగ్గరైనదని, ఈ సినిమా కథ తాను ప్రస్తుతం అనుభవిస్తున్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. హర్ హర్ మహాదేవ్! అంటూ ఆయన తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు.

# భారత్ ఓటమికి ఈ 5 తప్పిదాలే కారణం!



ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ తొలి టెస్టులోనే ఊహించని ఓటమిని ఎదుర్కొంది. హెడ్డింగ్లీలో టెస్ట్ ఓటమితో శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో యువ భారత్‌కు కఠిన పరీక్ష ఎదురైంది. బ్యాటింగ్‌లో ఐదు సెంచరీలు వచ్చాయి. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు కూడా చేశారు. అయినా చివరికి విజయం మాత్రం ఇంగ్లాండ్ చేతికి వెళ్లింది. మ్యాచ్ మొత్తాన్ని గమనిస్తే టీమ్‌ఇండియా కొన్ని కీలక దశల్లో చేసిన పొరపాట్లు కూడా ఓటమికి ముఖ్య కారణం. అయితే ఈ మ్యాచ్?లో భారత్ ఓడిపోవడానికి పలు కారణాలున్నాయి. భారత తొలి ఇన్నింగ్స్‌లో 430/3 వద్ద పటిష్టంగా కనిపించింది. ఆ దశలో స్కోరు 600కు తీసుకెళ్లాల్సింది. కానీ, ఒక్కసారిగా కుప్పకూలిపోయి 471 వద్దే ఆగిపోయింది. ఆఖరి ఏడు వికెట్లకు కేవలం 41 పరుగులే రావడం బిగ్ షాక్. రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే కథ. పంత్, రాహుల్ చక్కగా ఆడినా 333/5 వద్ద ఉన్న భారత్, చివరికి 364కే ఆలౌటైంది. సాయి సుదర్శన్ డెబ్యూట్‌లో నిరాశపరిచాడు. మిడిలార్డర్, అలాగే ఆ తరువాత బ్యాటింగ్ లైనప్ విఫలమవడంతో మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసింది. ఇంగ్లాండ్ బ్యాటర్లు కీలక దశల్లో కొన్ని పొరపాట్లు చేశారు. తొందరపాటులో షాట్స్ అడగా మంచి క్యాచ్‌లు వచ్చాయి. కానీ, భారత ఫీల్డర్లు వాటిని వదిలేశారు. జైస్వాల్ ఒక్కడే నాలుగు క్యాచ్‌లు నేలపాలు చేశాడు. ముఖ్యంగా బెన్ డకెట్ 97 వద్ద ఉన్నప్పుడు వదిలేసిన క్యాచ్ మ్యాచ్‌ను మలుపు తిప్పిందని చెప్పవచ్చు. ఆ లైఫ్ తర్వాత 149 పరుగులు చేసి మ్యాచ్ హీరోగా నిలిచాడు. పంత్ సైతం కీపింగ్‌లో జాగ్రత్త లేకుండా కనిపించడంతో భారత ఫీల్డింగ్ మొత్తం నిలదొక్కుకోలేకపోయింది. బుమ్రా మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసి ఇంగ్లాండ్ బ్యాటర్లకు బ్రేక్స్ వేశాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. సిరాజ్ ప్రభావం చూపలేకపోయాడు. శార్దూల్ అంచనాలను అందుకోలేకపోయాడు. ప్రసీద్ అన్ ఫిట్‌గానే కనిపించాడు. ఓ లెగ్ స్పిన్నర్ లేదా పేసర్ మించి ఉండాల్సింది కానీ, జట్టు కూర్పులో ఆ లోటు స్పష్టంగా కనిపించింది. ప్రత్యామ్నాయాలు లేకపోవడం భారత్‌కు చిక్కు తెచ్చింది. భారత బౌలింగ్?లో బుమ్రాపై ఆధారపడటం అనేది పెద్ద లోపంగా మారింది. మొదటి ఇన్నింగ్స్‌లో మెరుపులు మెరిపించిన అతను, రెండో ఇన్నింగ్స్‌లో దూకుడు తగ్గింది. ఇంగ్లాండ్ టాపార్డర్ అతడిని ఎదుర్కొన్నాక మిగతా బౌలర్లు పూర్తిగా బలహీనంగా మారిపోయారు. బుమ్రా పని చేయనపుడు భారత్ ఆట వెలవెలబోయింది. ఇంగ్లాండ్ ఈ మ్యాచ్‌ను చాలా బాగా ప్లాన్ చేసుకుంది. టాపార్డర్ నిలకడగా ఆడింది. తొలి ఇన్నింగ్స్‌లో పాప్ సెంచరీ, బ్రుక్ అర్ధ సెంచరీతో 465 పరుగులు చేశాడు. నాలుగో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్? 371 లక్ష్యాన్ని మంచి కాన్ఫిడెన్స్?తో ఛేధించింది. ఒకవైపు డకెట్ భారీ సెంచరీ, మరోవైపు క్రాలీ, రూట్ హాఫ్ సెంచరీలు మ్యాచ్?కు టర్నింగ్ పాయింట్లు అయ్యాయి. టీమ్‌ఇండియా తడబాటు సమయంలో ఇంగ్లాండ్ సాఫీగా విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్ ఓటమి పెద్ద వైఫల్యం కాకపోయినా, చాలా స్పష్టమైన సందేశాలు ఇచ్చింది. యువ టీమ్ ఉన్నా, అవకాశాలు కోల్పోవడంలో అనుభవ లోటు కనిపించింది. ఫీల్డింగ్ మెరుగుపరచాలి. బ్యాటింగ్‌లో మిడిల్ ఆర్డర్ బలోపేతం చేయాలి. ఒక బౌలర్‌పై ఆధారపడే బదులు, పేస్, స్పిన్ బలాన్ని సమంగా బ్యాలెన్స్ చేయాల్సిన అవసరం ఉంది. ఇక తదుపరి బర్మింగ్హామ్‌లో జరిగే రెండో టెస్టులో భారత్ తిరిగి పుంజుకోవాలంటే ఈ పొరపాట్లు జరగకుండా కాస్త జాగ్రత్తగా ఆడాల్సిందే.

# తొలి టెస్టు ఓడినా పంత్ ఆల్‌టైమ్ రికార్డ్

### ర్యాంకింగ్స్‌లో ఏడో ప్లేస్ కు దూసుకొచ్చిన పంత్



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ రిషభ్ పంత్ సత్తా చాటాడు. బుధవారం రిలీజైన టెస్టు ర్యాంకింగ్స్?లో పంత్ కెరీర్ అత్యుత్తమ స్థానం దక్కించుకున్నాడు. ఒక స్థానం మెరుగుపర్చుకున్న పంత్ ప్రస్తుతం 801 రేటింగ్స్?తో ఏడో ప్లేస్?కు దూసుకొచ్చాడు. టీమ్‌ఇండియా ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (851 రేటింగ్స్?) నాలుగో ప్లేస్?లో కొనసాగుతుండగా, ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ (889 రేటింగ్స్?) అగ్ర స్థానాన్ని పదిలం చేసుకున్నాడు.రీసెంట్?గా హెడింగ్లీలో ఇంగ్లాండ్?తో ముగిసిన టెస్టులో పంత్ అద్భుతంగా ఆకట్టుకున్నాడు. రెండు ఇన్నింగ్స్?ల్లోనూ సెంచరీ బాది జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. తొలి ఇన్నింగ్స్?లో 134 రన్స్ చేయగా, రెండో ఇన్నింగ్స్?లో 118 పరుగుల సాధించాడు. దీంతో ఒకే మ్యాచ్?లో రెండు ఇన్నింగ్స్?లోనూ సెంచరీ నమోదు చేసిన రెండో బ్యాటర్?గా రికార్డుల్లోకెక్కాడు. పంత్ కంటే ముందు జింబాబ్వే దిగ్గజ బ్యాటర్ అండీ ఫ్లవర్ ఈ ఫీట్ సాధించాడు. కాగా, టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్ రీసెంట్?గా ఇంగ్లాండ్?పై సెంచరీతో ఏకంగా ఐదు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. గిల్ ప్రస్తుతం 660 రేటింగ్స్?తో 20వ స్థానంలో ఉన్నాడు. ఇక టాప్ 10లో టీమ్‌ఇండియా నుంచి జైస్వాల్, పంత్ ఇద్దరు బ్యాటర్లే ఉన్నారు. మరోవైపు, బౌలింగ్ విభాగంలో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 903 రేటింగ్స్?తో టాప్?లోనే ఉన్నాడు. ఇటీవల ఇంగ్లాండ్?పై తొలి ఇన్నింగ్స్?లో ఐదు వికెట్లతో రాణించిన బుమ్రా అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. టాప్ 10లో టీమ్‌ఇండియా నుంచి బుమ్రా ఒక్కడే ఉండడం గమనార్హం. సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా మూడు స్థానాలు దిగజారి, 13వ ప్లేస్ (706 రేటింగ్స్?)కు పడిపోయాడు.

## గౌతమ్ గంభీర్‌పై అభిమానులు ఆగ్రహం

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లీడ్స్ వేదికగా మంగళవారం ముగిసిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన టీమిండియా 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 371 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా కాపాడుకోలేకపోయింది. ఐదో రోజు ఆటలో ఫస్ట్ సెషన్‌లో భారత బౌలర్లు ఒక్క వికెట్ తీయలేకపోయారు. ఓపెనర్లు తొలి వికెట్‌కు 188 పరుగులు జోడించారు. ఆ తర్వాత భారత బౌలర్లు వికెట్లు తీసినా.. ఫలితం లేకపోయింది. ఈ పరాజయం నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతని అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా ఓటమిపాలైందని మండిపడుతున్నారు. టీమిండియా గెలిచినప్పుడు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ని కొనియాడి.. ఓడితే శుభ్‌మన్ గిల్‌ను నిందించడం ఏంటని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా టెస్ట్‌ల్లో వరుస పరాజయాలను ఎదుర్కొంటుంది. జట్టు ఎంపిక సరిగ్గా లేకపోవడం, అనుభవం కలిగిన ఆటగాళ్లను తీసుకోకపోవడంతో టీమిండియా ఓటమిపాలైందని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలిచింది. కానీ టెస్ట్‌ల్లో ఘోర పరాజయాలను ఎదుర్కొంది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో 3-0తో క్లీన్ స్వీప్ అయ్యింది. ఆస్ట్రేలియా గడ్డపై ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 3-1తో కోల్పోయింది. ఈ పరాజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. గంభీర్ పర్యవేక్షణలో భారత్ గెలిచిన టెస్ట్ సిరీస్ ఒక్కటే. అది కూడా పసికూన బంగ్లాదేశ్‌పై 2-0తో గెలుపొందింది.ఇంగ్లండ్ పర్యటనకు ముందు కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించారు.

# గౌతమ్ గంభీర్‌పై అభిమానులు ఆగ్రహం

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లీడ్స్ వేదికగా మంగళవారం ముగిసిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన టీమిండియా 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 371 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా కాపాడుకోలేకపోయింది. ఐదో రోజు ఆటలో ఫస్ట్ సెషన్‌లో భారత బౌలర్లు ఒక్క వికెట్ తీయలేకపోయారు. ఓపెనర్లు తొలి వికెట్‌కు 188 పరుగులు జోడించారు. ఆ తర్వాత భారత బౌలర్లు వికెట్లు తీసినా.. ఫలితం లేకపోయింది. ఈ పరాజయం నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతని అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా ఓటమిపాలైందని మండిపడుతున్నారు. టీమిండియా గెలిచినప్పుడు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ని కొనియాడి.. ఓడితే శుభ్‌మన్ గిల్‌ను నిందించడం ఏంటని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా టెస్ట్‌ల్లో వరుస పరాజయాలను ఎదుర్కొంటుంది. జట్టు ఎంపిక సరిగ్గా లేకపోవడం, అనుభవం కలిగిన ఆటగాళ్లను తీసుకోకపోవడంతో టీమిండియా ఓటమిపాలైందని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలిచింది. కానీ టెస్ట్‌ల్లో ఘోర పరాజయాలను ఎదుర్కొంది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో 3-0తో క్లీన్ స్వీప్ అయ్యింది. ఆస్ట్రేలియా గడ్డపై ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 3-1తో కోల్పోయింది. ఈ పరాజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. గంభీర్ పర్యవేక్షణలో భారత్ గెలిచిన టెస్ట్ సిరీస్ ఒక్కటే. అది కూడా పసికూన బంగ్లాదేశ్‌పై 2-0తో గెలుపొందింది.ఇంగ్లండ్ పర్యటనకు ముందు కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించారు. గంభీర్ కారణంగానే ఈ ఇద్దరు తప్పుకున్నారని కూడా ప్రచారం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత్.. తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో సత్తా చాటింది. 474 పరుగుల భారీ స్కోర్ చేసింది. కానీ బౌలర్ల వైఫల్యం టీమిండియా విజయవకాశాలు దెబ్బతీసింది. లెఫ్టార్మ్ పేసర్ లేకుండా బరిలోకి దిగడం టీమిండియా ఓటమికి కారణమైందని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ప్రసిధ్ కృష్ణ స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడుతున్నారు.విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోకుండా అతనిపై ఒత్తిడి చేయాల్సిందని కామెంట్ చేస్తున్నారు. గంభీర్ పెత్తనం కారణంగానే కోహ్లీ తప్పుకున్నాడని మండిపడుతున్నారు. కెప్టెన్‌గా పెద్దగా అనుభవం లేని శుభ్‌మన్ గిల్‌కు టీమిండియా టెస్ట్ సారథ్య బాధ్యతలు ఇవ్వడం కూడా సరికాదని అభిప్రాయపడుతున్నారు. బౌలింగ్ విభాగం మరీ బలహీనంగా ఉందని, బుమ్రా తప్పా అనుభవం కలిగిన బౌలరే లేడని మండిపడుతున్నారు. గంభీర్ తనకు నచ్చిన ఆటగాళ్లను ఎంపిక చేస్తున్నాడని, హర్షిత్ రాణాను తీసుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గంభీర్ ఇలానే తనకు నచ్చిన నిర్ణయాలు తీసుకుంటే జట్టుకు తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

## పరామర్శ



ఓదెల/ పెద్దపల్లి జూన్25 (అక్షరం న్యూస్ ) సూర్యాపేటలో తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ మాజీ ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడు తండ్రి. మృతి చెందిన 10వ రోజు సందర్భంగా పెద్దపల్లి జిల్లా వీడియో అండ్ ఫోటోగ్రాఫర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మమ్మద్ ఇర్ఫాన్ కోశాధికారి అల్లం సతీష్ శ్రీనివాస్ గౌడ్ %అబ% పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు ఈ సందర్భంగా మృతుడి ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నీ వాళ్ళు అర్పించారు

## జర్నలిస్టుల సమస్యలు సానుకూలంగా పరిష్కరించండి..

- చిన్న పత్రికల సమస్యలు తక్షణం పరిష్కరించండి..
- కమీషనర్ ప్రియాంక కు టిఎస్ జెయు వినతి.



హైదరాబాద్ / జూన్ 25 / అక్షరం న్యూస్ – :

జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమీషనర్ ప్రియాంకను కలసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర కోశాధికారి పాపని నాగరాజు, రాష్ట్ర నాయకులు ముత్యం ముఖేష్ గౌడ్, అశోక్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయం లో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయిం చాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.

## నూతన అధ్యక్షుని నియామకం



ఓదెల/పెద్దపల్లి జూన్25(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని డీసీఎం వ్యాన్ల యూనియన్ మండల అధ్యక్షులుగా కొలనూరు గ్రామానికి చెందిన వీర్ల సదయ్య ఉపాధ్యక్షుడిగా ఓదెల గ్రామానికి చెందిన బీరం స్వామి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఈర్ల సదయ్య మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి బాధ్యతలు ఇచ్చినందుకు చాలా సంతోషమని ప్రతి ఒకరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే స్తూ ఈ యొక్క యూనియన్ కు చేవచేసే భాగ్యం కలిగించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అదేవిధంగా యూనియన్ అభివృద్ధికి యూనియన్ సమస్యలపై మాట్లాడే అవకాశం కలిగించినందుకు సంతోషంగా ఉంది అని ఎప్పటికప్పుడు యూనియన్ సమస్యలపై పోరాడుతూ సాధ్యమైనంతవరకు న్యాయం చేస్తానాని దీనికి యూనియన్ లో ఉన్న ప్రతి ఒక్కరు సహాయ సహకారాలతో ముందుకు వెళతానని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉపాధ్యక్షులు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుని చొరవతో వెలిగిన హైవే లైట్లు



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 25 :

గత కొన్ని నెలలుగా మండల కేంద్రంలో హైవేపై న లైట్లు వెలగకపోవడంతో బుధవారం జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకుడు,రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రభాకర్ ప్రత్యేకచోరువతో ప్లై ఓవర్ బ్రిడ్జిపై న, సర్వీస్ రోడ్డు పక్కన లైట్లు వెలుగుటకు నేషనల్ హైవే దృష్టికి తీసుకెళ్లగా, అధికారులు స్పందించి విద్యుత్ లైట్లకు మరమ్మతు పనులు చేపట్టి వెలిగించిన%శీ%దుకు కొయ్యడ ప్రభాకర్ కు హైవే( ఎల్ అండ్ టి) అధికారులకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలి

- డి.టి.ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి



చొప్పదండి /కరీంనగర్, జూన్ 25( అక్షరం న్యూస్)

బుధవారం రోజు చొప్పదండి మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ హైదరాబాద్ లో నిర్వహించే ధర్నా కరపత్రం ఆవిష్కరణ చేసినారు.అనంతరం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ( డి.టి.ఎఫ్. ) రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల జి.పి.ఎఫ్. అమౌంట్, సరెండర్ లీవు బిల్లు, టిఎస్ జి.ఎల్.ఐ., ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొదలగు పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇటీవల సర్దుబాటు చేయాలని ఇచ్చిన అసంబద్ధ ఉత్తర్వులను సవరించాలని ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచరు చొప్పున ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా సెక్షన్లను అనుసరించి ఉపాధ్యాయులను కేటాయించాలని, పాఠశాల విద్యారంగంలో అన్ని స్థాయిల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల మరియు పర్యవేక్షక పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని,డైట్, బి.ఇడి. కళాశాలలో లెక్చరర్ పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 27 నాడు జరిగే ధర్నా కు ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు , విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కౌన్సిలర్ కానిగంటి రాజమౌళి మాట్లాడుతూ డి.ఏ.లు ,పి.ఆర్సీ. సుదీర్ఘ కాలం పెండింగ్ లో పెట్టడం సరికాదని , ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెరుగుతున్న జీవన వ్యయాలకనుగుణంగా ఎప్పటికప్పుడు డి.ఏ.లు, వేతన సవరణ ను ఏలాంటి జాప్యం లేకుండా ఇవ్వాలని , ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించడం చేయకుండా మండల విద్యాధికారి పోస్టు మంజూరు చేయాలని, సమగ్ర శిక్ష కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని, పార్ట్ టైం స్వీపర్ లను రెగ్యులర్ చేయాలని, మంత్రుల కమిటీతో జరిపిన చర్చలో భాగంగా ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ (ఈ.హెచ్.ఎస్.) పథకాన్ని పరిమితి లేకుండా అన్ని రకాల వ్యాధులకు ఔట్ పేషెంట్ చికిత్సకు కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డి.టి.ఎఫ్. రాష్ట్ర కౌన్సిలర్ సముద్రాల అంజయ్య, చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉత్కం వేణుగోపాల్, జిల్లా కౌన్సిలర్లు మోలుగురి శ్రీకాంత్ , ఎం.డి.షరీఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడిపల్లి లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వాన్ని నిందిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

### కాంగ్రెస్ ప్రభుత్వంపైమండిపడ్డ బిఆర్ ఎస్ నేతలు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్ 25/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మించిన బస్ స్టాండ్ ను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాక ర్ చేతుల మీదుగా మంగళవారం నాడు ప్రారంభించిన సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎల్లారెడ్డి నియోజక వర్గం వె నుకబడిందని ఆరోపణలు చేయగా వారిపై బిఆర్ఎస్ శ్రేణులుతీవ్రస్థాయిలోమండి ప డ్డారుబుదవారం ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఫామ్ వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేశారుఈ సంద ర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అదిమూలంసతీష్ కుమార్ మాట్లాడుతూ గత బారాసప్రభుత్వహాయంలో విడుదలైన నిధులనుమండలాలవారిగా మీడియా ముందు వివరించారుఎల్లారెడ్డి నియోజక వర్గం గత 60ఏళ్ల నుండి అభివృద్ధికి నోచు కోలేదని బారాస ప్రభుత్వం ఏర్పడిన అనం తరం 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయంసాధించిన బారాసా అభ్యర్థి జాజా లసురేందర్ నియోజకవర్గానికి మంజూరు చేయించిన నిధులను నిరూపించడానికి సి ద్ధంగా ఉన్నామని అన్నారు2018లో కరో నాతో ప్రపంచవ్యాప్తంగా లాక్ డౌన్ విధిం చిన సమయంలో సైతం ప్రత్యేక సమయాన్ని తీసుకొని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆ ర్ వద్దకు వెళ్లి జాజాల సురేందర్ ఎల్లారెడ్డి నియోజకవర్గానికి నిధుల విషయంలో కె సిఆర్ ను ఒప్పించి కోట్లల్లో నిధులను తీసు కువచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా కాం గ్రెస్ నాయకులకు గుర్తుచేశారు ఎల్ల రెడ్డి ప ట్టణంలో300 డబుల్ బెడ్రూంఇండ్లు బస్టాం డ్ నిర్మాణం కొరకు 4.20 కోట్లు100 పడ కల ఆసుపత్రి పెద్దచెరువు కట్టపై 5 కోట్లతో బ్రిడ్జిల నిర్మాణంతో పాటుచెరువుకట్ట సుం దరీకరణ చిల్డ్రన్స్ పార్క్ సెంట్రల్ లైటింగ్ డివైడర్ ప్రతీవాడలో సీసీ రోడ్లు డ్రైనేజీలు సమీకృత మార్కెట్ యార్డ్ భవనం స్మశాన వాటిక త్రాగునీటిసమస్య తీర్చడానికి ఫిల్ట ర్ బెడ్ నిర్మాణం చేపట్టి ఎల్లారెడ్డి రూపు రే ఖలుమార్చినఘనతమాజీ ఎమ్మెల్యే సురేం దర్ కేదక్కుతుందనీ అన్నారుకల్లబొల్లి మా టలు చెప్పి ప్రజలను ఎన్నిసార్లు మోసం చే స్తారని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోబారాస మండల పార్టీ అ ధ్యక్షుడు జలంధర్ రెడ్డి ఎల్లారెడ్డి సొసైటీ అ ధ్యక్షుడు ఏగుల నర్సింలు కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ ల అధ్యక్షుడు నాగం సురేంద ర్ మాజీ కౌన్సిలర్ ఎరుకలసాయిలు ఇమ్రా న్ బర్కత్ యూత్ అధ్యక్షుడు దయాకర్ మాజీ సర్పంచ్ లు రఘువీర్ గౌడ్ ఆలీల్ పాషా అనిల్ నెల్లి గోపాల్ గులవిట్టల్ అర వింద్ గౌడ్ పృథ్వి పాల్దే నారాయణ తదిత రులు పాల్గొన్నారు

# యువత చెడువ్యసనాలకు బానిస కావద్దు

**ఎల్లారెడ్డి డి.ఎస్.పి: శ్రీనివాస్ రావు**





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 25/అక్షరంన్యూస్: మత్తు పదార్థాల నివారణ తో పాటు యువత మత్తుకు బానిస కాకుం డా ప్రతిఒక్కరూసామాజిక బాధ్యతగా కృషి చేయాలని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు అంతర్జాతీయ మాదకద్ర వ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జి ల్లాఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాలమేరకుబుధ వారం పట్టనకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బస్ స్టాండ్ వరకు అవగాహనర్యాలీ నిర్వహించారు అనంతరం బాలాగౌడ్ ఫంక్ష న్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంవల్లకలిగేశారీరక మా నసిక సామాజిక హానులు గురించి వివరిం చారుమత్తు కొన్నిగంటలకే గమ్మత్తనిఆ స మయంలో యువత ఆలోచన చేసే స్థితిలో ఉండరని దీనివల్ల హత్యలులైంగిక దాడు లు దొంగతనాలువంటినేరాలకుదారితీస్తోం దని అన్నారు దీనిద్వారాగ్రామీణ ఆర్థిక స్థి తికూడా ప్రభావితమౌతుందనితెలిపారు అ నంతరంసీఐ రవీందర్ నాయక్ మాట్లాడు తూ నార్కోటిక్స్ గంజాయి వంటి మత్తుప దార్థాల వల్లయువతతమ భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారని కేసులు న మోదు చేయడంకంటే వారికి మార్గనిర్దేశం చేయడమేపోలీసుల ధ్యేయమని అన్నారు ఈ కార్యక్రమంలోఎక్సైజ్ సీఐ మొహమ్మద్ షాకీర్ అహ్మద్ మునిసిపల్ కమిషనర్ మ హేష్ కుమార్ ఎల్లారెడ్డిమండల విద్యాధికా రి ఎల్ రాజులుప్రభుత్వ ఆసుపత్రి సూప రిండెంట్ డారవీంద్ర మోహన్ వైద్యసిబ్బంది

జూనియర్ కళాశాలప్రిన్సిపల్ డాక్టర్ నిజాం లెక్చరర్ సలాం పాఠశాలల హెడ్ మాస్టర్లు ఉపాధ్యాయులు లెక్చరర్లురెవెన్యూ ఇన్స్పె క్టర్ శ్రీనివాస్ మూడూమండలాలఎస్ఐలు పోలీసు ఎక్సైజ్ కానిస్టేబుళ్లు రెవెన్యూ ము న్సిపల్ హెల్త్ శాఖల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## భారీ సినిమా నుంచి శ్రీలీల అవుట్



ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా దూసుకుపోతుంది అందాల భామ శ్రీలీల. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి మెప్పిస్తుంది. పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయమైంది శ్రీలీల. తొలి సినిమానే దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో చేసింది ఈ చిన్నది. ఆతర్వాత మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన ధమాకా సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. కానీ ఆ తర్వాత శ్రీలీల చేసిన సినిమాలేవీ బాక్సాఫిస్ దగ్గర విజయాన్ని సాధించలేకపోయాయి. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందుకున్నప్పటికీ ఈ అమ్మడి అనుకున్నంత సక్సెస్ మాత్రం రాలేదు. భగవంత్ కేసరి సినిమా హిట్ అయినప్పటికీ ఆ హిట్ బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాలో నటించినా కూడా ఆ సినిమా కూడా నిరాశపరిచింది. చివరగా నితిన్ తో రాబిన్ హుడ్ సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటిస్తుంది ఈ అమ్మడు. అలాగే అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న లెనిన్ అనే సినిమాలోనూ హీరోయిన్ గా నటిస్తుంది. మొన్నామధ్య ఈ సినిమా నుంచి పోస్టర్ ను కూడా విడుదల చేశారు. అయితే ఇప్పుడు అఖిల్సినిమానుంచిశ్రీలీల తప్పుకుందని తెలుస్తుంది.

## పాండ్యతో డేటింగ్‌పై స్పందించిన నటి ఇషా




టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యతో బాలీవుడ్ నటి ఇషా గుప్తా డేటింగ్‌లో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలపై ఎట్టకేలకు స్పందించింది నటి ఇషా గుప్తా. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఇషా గుప్తా మాట్లాడుతూ.. అవును, మేమిద్దరం కొంతకాలం మాట్లాడుకున్నాం. కానీ మేము డేటింగ్ చేశామని నేను అనుకోవడం లేదు. కొన్ని నెలల పాటు మా మధ్య సంభాషణలు జరిగాయి. బహుశా ఇది జరగవచ్చేమో, లేదా జరగకపోవచ్చేమో అన్న దశలో ఉండేవాళ్లం. మేం డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసిపోయింది. కాబట్టి దాన్ని డేటింగ్ అని చెప్పలేం అని వివరించారు. తమ మధ్య ఎలాంటి గొడవలు లేవని, మనస్పర్థలు కూడా రాలేదని.. అయితే మేము కలవడం అనేది రాసిపెట్టిలేదని తెలిపారు. మేమిద్దరూ చాలా భిన్నమైన వ్యక్తులమని, అందుకే విషయాలు ముందుకు సాగలేదని ఇషా చెప్పుకోచ్చారు.

## చెత్తరికార్డును మూటగట్టుకున్న గిల్..!!

లీడ్స్‌లోని హెడింగ్లీలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ భారత్‌ను ఘోరంగా ఓడించింది. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లోని ఈ మొదటి మ్యాచ్ చివరి రోజు చివరి సెషన్ వరకు ఉత్కంఠభరితమైన పోటీని చూసింది. ఇంగ్లాండ్ 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి 5 వికెట్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఇది ఇంగ్లాండ్ గడ్డపై టెస్ట్ క్రికెట్‌లో రెండవ అత్యధిక విజయవంతమైన పరుగుల వేట అని చెప్పవచ్చు. ఇంగ్లాండ్ ఓపెనర్ బెన్ డకెట్ చివరి రోజున 149 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి ఇంగ్లండ్ విజయానికి పునాది వేశాడు. ఇప్పుడు భారత్ 148 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఐదుగురు బ్యాట్స్‌మెన్ నుండి సెంచరీలు సాధించినప్పటికీ ఓటమిని ఎదుర్కొన్న మొదటి జట్టుగా నిలిచింది.రిషబ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలు (134, 118) సాధించగా.. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ (147), యశస్వి జైస్వాల్ (101), కేఎల్ రాహుల్ (137) కూడా సెంచరీలు చేశారు. కానీ ఈ సెంచరీలన్నీ కూడా వృధా అయ్యాయి. ఈ ఓటమితో శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా తన తొలి టెస్ట్ మ్యాచ్‌ను కూడా కోల్పోయాడు. ఈ మ్యాచ్ అనేక చారిత్రక రికార్డులను సృష్టించింది. ముఖ్యంగా ఓటమి ఉన్నప్పటికీ భారత బ్యాటింగ్ పరంగా...అత్యధిక వ్యక్తిగత సెంచరీలు చేసిన జట్టుగా భారత్ కొత్త రికార్డును సృష్టించింది. రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు చేసిన యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ లు మంచి ఆటతీరు కనబరిచారు. భారత జట్టు మొత్తం 5 సెంచరీలు చేసింది. ఇది ఓడిపోయిన జట్టు సాధించిన విజయం అని చెప్పవచ్చు. అంతకుముందు ఈ రికార్డు 1928/29లో ఆస్ట్రేలియా పేరు మీద ఉంది. ఆ సమయంలో వారు ఇంగ్లాండ్‌పై 4 సెంచరీలు చేశారు. టీమిండియా మొత్తం 835 పరుగులు చేసింది. ఇది టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఓడిపోయినప్పటికీ ఏ జట్టు అయినా చేసిన నాల్గవ అత్యధిక పరుగులు.

# టాలీవుడ్‌లో కనిపించని బేబమ్మ




ఉప్పెన సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది ఈ వయ్యారి. బ్యాక్ టూ బ్యాక్ హిట్ సినిమాలతో ఆకట్టుకుంది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ ఖాతాలో వేసుకుంది ఈ వయ్యారి. తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. అయితే వరుసగా మూడు హిట్స్ ఖాతాలో వేసుకున్న ఈ వయ్యారి.. ఆ తర్వాత ఆమె కెరీర్ ఊహించని విధంగా మారిపోయింది. వరుసగా హ్యాట్రిక్స్ హిట్స్ అందుకున్న మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, మనమే వంటి సినిమాలు వరుస ఫ్లాపులు పడ్డాయి. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం జస్ట్ ఫర్ ఛేంజ్ చిత్రంతో మలయాళంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాతో అక్కడ బేబమ్మకు మంచి క్రేజ్ వచ్చేసింది. ఇక ఇప్పుడు తమిళంలోనూ అవకాశాలు అందుకుంటుంది. కార్తీ సరసన వా వాతియార్ సినిమాలో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ విడుదల కావాల్సి ఉండగా అనుహ్యంగా వాయిదా పడింది. అలాగే తమిళంలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీ సెప్టెంబర్ 18న అడియన్స్ ముందుకు రానుంది. వీటితోపాటు జీని అనే తమిళంలో చిత్రంలో నటిస్తుంది. ఇవే కాకుండా బేబమ్మకు తమిళంతోపాటు మలయాళంలోనూ మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా మరో క్రేజ్ ఛాన్స్ కొట్టేసింది. పృథ్వీరాజ్ సుకుమార్ రూపొందిస్తున్న ఖలీఫా చిత్రంలో ఈ అమ్మడు కనిపించే ఛాన్స్ ఉన్నట్లు టాక్. 2022లోనే ఈ మూవీ ప్రకటన వచ్చినప్పటికీ .. పృథ్వీరాజ్ వరుస సినిమాలతో బిజీగా ఉండడంతో సినిమా ఆలస్యమయ్యింది. ఇక ఇప్పుడు జూలై నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది.

# సుమంత్ సినిమాను మెచ్చుకున్న మహేశ్

మహేష్ బాబు ఎంత పెద్ద స్టార్ హీరోనో అంతే మంచి మనిషి.. సాయంలోనే కాదు తన సినిమాలతో పాటు పక్కవారి సినిమాలను కూడా ఎంతో సపోర్ట్ చేస్తూ ఉంటారు. చిన్న సినిమా పెద్ద సినిమా అని తేడా లేకుండా తన సపోర్ట్ అందిస్తూ ఉంటారు. ఇప్పటికే మహేష్ బాబు ఎన్నో సినిమాల టైటిల్స్, టీజర్లు, సాంగ్స్ ను రిలీజ్ చేశారు. అలాగే తాను చూసిన సినిమా ఏదైనా మంచిగా అనిపిస్తే వెంటనే సోషల్ మీడియా వేదికగా ఆ సినిమా టీమ్ కు అభినందనలు తెలుపుతారు మహేష్. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆయన ఓ ఎమోషనల్ డ్రామా పై ప్రశంసలు కురిపించారు. ఇటీవలే కుబేర సినిమా పై ప్రశంసలు కురిపించిన మహేష్ తాజాగా మరో సినిమాను అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ సినిమా ఏ దంటే.. ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్ సొంతం చేసుకున్న సినిమాల్లో అనగనగ సినిమా ఒకటి. సుమంత్, కాజల్ చౌదరి జంటగా నటించిన ఈ సినిమా ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కింది. ఈ సినిమాలో సుమంత్ తన నటనతో ఆకట్టుకున్నాడు. ఈ సినిమా డైరెక్ట్ గా ఓటీటీలో విడుదలైంది. తండ్రి కొడుకు మధ్య ఉండే ఎమోషనల్ బాండ్ ను చక్కగా చూపించారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా తెలిపారు.




తాజాగా మహేష్ బాబు కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపించాడు.

# గంగూలీ బయోపిక్‌లో రాజ్‌కుమార్

### సినిమా ఎప్పుడు ప్రారంభమంటే..?

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ జీవిత చరిత్ర ఆధారంగా ఓ బయెపిక్ రాబోతున్న విషయం తెలిసిందే. ఈ బయెపిక్‌కి సంబంధించి తాజాగా అప్‌డేట్ వచ్చింది. గత కొన్నేళ్లుగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. గంగూలీ పాత్రలో ఎవరు నటిస్తారనే దానిపై రణ్‌బీర్ కపూర్, ఆయుష్మాన్ ఖురానా వంటి పలువురు నటుల పేర్లు వినిపించాయి అయితే చివరిగా ఆ అవకాశం బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావుకి దక్కింది. గంగూలీ బయోపిక్‌లో రాజ్ కుమార్ రావుని చిత్రయూనిట్ ఖరారు చేసినట్లు తెలుస్తుంది. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి. మరోవైపు ఈ ప్రాజెక్ట్ గురించి సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ, తన బయోపిక్ పనులు వేగంగా జరుగుతున్నాయని, 2026 జనవరిలో షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. అదే ఏడాది డిసెంబర్‌లో సినిమా విడుదల కావచ్చని కూడా ఆయన పేర్కొన్నారు. రాజ్‌కుమార్ రావు తన పాత్రను పోషించడం పట్ల తాను సంతోషంగా ఉన్నానని, సినిమాకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని గంగూలీ చెప్పారు. రాజ్‌కుమార్ రావు కూడా ఈ పాత్రపై తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. గంగూలీ గారి బయోపిక్‌లో నటించడం అనేది చాలా పెద్ద బాధ్యత. కాస్త ఆందోళనగా ఉంది, కానీ చాలా సరదాగా కూడా ఉంటుందని అనుకుంటున్నాను" అని ఆయన తెలిపారు. గంగూలీ బెంగాలీ కావడంతో, ఆ భాషను నేర్చుకుంటున్నానని, తన భార్య పత్రలేఖ (ఆమె బెంగాలీ) సహాయం తీసుకుంటున్నానని రాజ్‌కుమార్ రావు వెల్లడించారు. ఇది పాత్రకు మరింత సహజత్వాన్ని తీసుకువస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విక్రమాదిత్య మోత్వానే దర్శకత్వంలో, లవ్ ఫిల్మ్స్ పతాకంపై ఈ చిత్రం నిర్మితం కానుంది. ఈ బయోపిక్‌లో గంగూలీ బాల్యం, క్రికెట్ ప్రస్థానం, కెప్టెన్‌గా ఆయన ఎదుర్కొన్న ఒడిదుడుకులు, వ్యక్తిగత జీవితంలోని కీలక ఘట్టాలను చూపించనున్నారు. రాజ్‌కుమార్ రావు వంటి విలక్షణ నటుడు గంగూలీ పాత్రలో నటించడం సినిమాపై అంచనాలను పెంచుతోంది. గంగూలీ క్రికెట్ కెరీర్ విషయానికి వస్తే.. భారత్ తరపున అతడు 113 టెస్టులు మరియు 311 వన్డేలు ఆడాడు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన గంగూలీ అంతర్జాతీయ కెరీర్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి 18,575 పరుగులు చేశాడు. 2008లో క్రికెట్ నుంచి రిటైర్ అయిన అనంతరం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా.. తరువాత భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించాడు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609